www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
బుధవారం
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

రంగారెడ్డి। 11, డిసెంబర్ 2024
తెలుగు దిన పత్రిక
సంపుటి: 6 సంచిక: 192, పేజీలు: 12, వెల: రూ.5/-




## షబ్బీర్ అలీ కుమారుడి రిసెప్షన్‌లో పాల్గొన్న సీఎం, గవర్నర్‌లు

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:** రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ కుమారుడి రిసెప్షన్ వేడుకలో రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ ఇతర రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర గవర్నర్ జేష్టీదేవ్ వర్మలతో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ,జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ తదితరులు పాల్గొన్నారు, వీరికి షబ్బీర్ అలీఅలీ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘన స్వాగతం పలికారు.



## గ్రూప్ 2 పరీక్షలు యథాతథం



- వాయిదాకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్, (వెలుతురు):** తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు

మిగతా..2లో

## యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికిపైగా అర్హత!

UPSC

- సత్తా చాటిన తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు

**న్యూఢిల్లీ(వెలుతురు):** యూపీఎస్సీ నిర్వహించిన సివిల్ సర్వీసెస్ మెయిన్ పరీక్షల ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20, 21, 22, 28, 29 తేదీల్లో మెయిన్ పరీక్షలు జరిగాయి. ఈ ఫలితాలను

మిగతా..2లో

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్



- ఏడాదికి రూ.5000, ఆడపిల్లల పెళ్లిళ్లకు రూ.1 లక్ష సాయం
- ఆటో డ్రైవర్లపై అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం

**న్యూఢిల్లీ, (వెలుతురు):** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆటో డ్రైవర్లపై ఆమ్ ఆద్మీ పార్టీ-ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ హామీల వర్షం

మిగతా..2లో



# హస్తినకు సీఎం రేవంత్

- పలువురు కేంద్ర మంత్రులను కలిసే అవకాశం
- రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి చర్చించే అవకాశం
- గ్రాంట్ల విడుదల చేయాలనీ కేంద్ర మంత్రులను కోరే అవకాశం

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వెలుతురు):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళు న్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా.. కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి.. అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా.. మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం కానున్నారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా.. దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది.

ఓవైపు.. బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా.. మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు.. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే.. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో.. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్

మిగతా..2లో



## చెరువులను కబ్జా చేసి.. నిర్మాణాలు..!

- ప్రభుత్వం స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తా
- ఐదు కంపెనీలపై హైడ్రా కమిషనర్‌కు కాటిపల్లి ఫిర్యాదు

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వెలుతురు):** కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఈరోజు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో కలిశారు. చెరువులను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్న పలు కంపెనీలపై ఆయన ఫిర్యాదు చేశారు.

మిగతా..2లో

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

- ఎన్ని ఇబ్బందులొచ్చినా ప్రజావాణి కొనసాగిస్తాం
- కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




**హైదరాబాద్,(వెలుతురు):** ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని.. భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని..

మిగతా..2లో

## పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్ఠంభన

- ఉభయసభలు నేటికి వాయిదా
- విపక్షాల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం
- రాజ్యసభలో ఛైర్మన్‌పై ఇండియా కూటమి అవిశ్వాసం



**న్యూఢిల్లీ,డిసెంబర్10(వెలుతురు):** అదానీ ముడుపుల వ్యవహారంపై పార్లమెంటు దద్దరిల్లుతోంది. గత కొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో అదానీ ముడుపుల విషయం, మణిపూర్ సంక్షోభంపై చర్చ జరగాలని ప్రతిపక్ష ఎంపీలు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. అయితే ఈ విషయాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధపడడం లేదు. దీంతో ఉభయసభలూ ప్రారంభమైన కొద్దిసేపటికే వాయిదా పడుతున్నాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన కొద్దిసేపటికే ఉభయసభలు వాయిదాపడ్డాయి. లోక్‌సభ ప్రారంభమైన 6 నిమిషాలకే వాయిదా పడింది. సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా స్పీకర్ పార్లమెంటు గౌరవాన్ని కాపాడాలని అధికార, ప్రతిపక్ష ఎంపీలను కోరారు.

మిగతా..2లో

## మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి

- జల్‌పల్లిలో మరోసారి ఉద్రిక్తత
- మనోజ్‌ను అడ్డుకున్న భద్రతాసిబ్బంది
- గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లినమనోజ్
- మంచు ఫ్యామిలీలో తారాస్థాయికి చేరిన వివాదాలు
- ప్రాణహాని ఉందని అదనపు డీజీపీకి మనోజ్ దంపతుల ఫిర్యాదు

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వెలుతురు):** మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు

మిగతా..2లో





### ఉస్మానియా హాస్పిటల్‌లో

## ఆశా వర్కర్లను పరామర్శించిన కేటీఆర్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:** పోలీసుల దాడిలో గాయపడి, ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆశా వర్కర్లను మంగళవారం నాడు బీఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించి, ధైర్యం చెప్పారు, ఈ సందర్భంగా కేటీఆర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడారు, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే బాధేసుతుందన్నారు, రాష్ట్రంలో అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు, రాష్ట్రంలో ఓవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ జరుగుతుంటే మరోవైపు మహిళపై దాడులు చేయడం దుర్మార్గం కాదా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రంలో మోసపూరిత హామీలను చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రాష్ట్రంలో ఏ ఒక్క పథకాన్ని అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు, రాష్ట్రంలో ఆశా వర్కర్లకు అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు, రాష్ట్రంలో అన్ని రంగాల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని కేటీఆర్ విమర్శించారు, ఈ మీడియా సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రా రెడ్డి, మమ్మద్ అలీ , జగదీశ్వర్ రెడ్డి.ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇతర బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మీడియాపై దాడి సంఘటనపై ఆరా తీసిన మంత్రి పొంగులేటి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:** ఓ మీడియా ఛానల్ జర్నలిస్ట్ పై సినిమా నటుడు మంచు మోహన్ బాబు దాడి చేసిన విషయం పై రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఈ మేరకు దాడికి గురైన జర్నలిస్ట్ రంజిత్ యోగ క్షేమాలపై మంత్రి



శ్రీనివాస్ రెడ్డి ఆరా తీశారు.కాగా ఈ ఘటనపై చట్టం తన పని తాను చేస్తుందని మంత్రి తెలిపారు, మంచు కుటుంబ సభ్యులల్లో జరుగుతున్న పరిణామాలను పూర్తి స్థాయిలో దర్యాప్తు చేయాలని మంత్రి ఆదేశించారు. మరోవైపు మోహన్ బాబు మీడియా పై దాడిని ఖండిస్తూ రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ స్పందించారు, ఈ దాడి ని తీవ్రంగా ఖండించారు, అలాగే మీడియా ప్రతినిధి పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అల్లం నారాయణ హెచ్చరించారు,



## ఈనెల 14న దొడ్డి కొమురయ్య భవనాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

- సభ ఏర్పాట్లు. ఇతర అంశాలపై సచివాలయంలో మంత్రి ప్రభాకర్ సమీక్ష
- సమీక్ష సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు. ఉన్నత అధికారులు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:** ఈనెల 14 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేత దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మ గౌరవ భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
కురుమ సంఘం భవనానికి విద్యుత్ కనెక్షన్ , వాటర్ కనెక్షన్ పూర్తి చేయాలి,అధికారులు సమన్వయం చేసుకొని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు,జన సమీకరణ చేయాలని ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కి కురుమ సంఘం ప్రతినిధులకు మంత్రి ప్రభాకర్ సూచించారు. ఈనెల 14 వ తేదిన నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ వద్ద దొడ్డి కొమరయ్య కురమ సంఘ ఆత్మ గౌరవ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి ప్రభాకర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య , హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొనున్న నేపథ్యంలో ఏర్పాట్ల పై డా,, బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి ప్రభాకర్ అధికారులు సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.దొడ్డి కొమరయ్య భవన ప్రారంభోత్సవానికి దాదాపు 30 వేల మంది సభలో పాల్గొననున్నారు. ఇందుకు సంబంధించి జన సమీకరణ చేయాలని

మిగతా..2లో

## యూపీఎస్సీ సివిల్స్ ఇంటర్వ్యూకి 90 మందికిపైగా అర్హత!

మొదటిపేజీ తరువాయి..

డిసెంబర్ 9న సాయంత్రం యూపీఎస్సీ విడుదల చేసింది. పర్సనాలిటీ టెస్ట్ (ఇంటర్వ్యూ)కు అర్హత సాధించిన అభ్యర్థుల హాల్‌టికెట్ నంబర్లతో కూడిన జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాదికి మొత్తం 1056 ఉద్యోగాలను భర్తీ చేసేందుకు యూపీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించి జులై 1న ఫలితాలు వెల్లడించారు. ఆ తర్వాత సెప్టెంబర్‌లో మెయిన్స్ నిర్వహించగా తాజాగా ఫలితాలు వెల్లడించారు. యూపీఎస్సీ పరీక్షలు మొత్తం మూడు దశల్లో జరుగుతాయి. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు పూర్తవగా త్వరలోనే ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు. ఇంటర్వ్యూలో సత్తా చాటిన అభ్యర్థులను ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, ఇతర కేంద్ర (గ్రూప్ ఏ, గ్రూప్ బి) సర్వీసులకు ఎంపిక చేస్తారు. అయితే మెయిన్స్‌లో క్వాలిఫై అయిన వారిని మాత్రమే ఇంటర్వ్యూకి అనుమతిస్తారు.

## ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్

మొదటిపేజీ తరువాయి..

కురిపించారు. దిల్లీ ఆటో డ్రైవర్లకు రూ.10 లక్షల వరకు లైఫ్ ఇన్సూరెన్స్ ప్రకటించారు. దీంతో పాటు రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కూడా ప్రకటించారు. అంతేకాకుండా ఆటో డ్రైవర్ల కూతుళ్ల పెళ్లిళ్లకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆటోవాలాలకు యూనిఫాం అలవెన్స్ కింద ఏడాదికి రెండు సార్లు రూ.2,500 చొప్పున ఇస్తామని చెప్పారు. ఆటో డ్రైవర్ల పిల్లలకు ఉచిత కోచింగ్ అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సోమవారం కోండ్లి నియోజకవర్గంలోని ఓ ఆటో డ్రైవర్ కుటుంబ సభ్యులతో కేజ్రీవాల్ మధ్యాహ్న బోజనం చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం హామీలు ప్రకటించారు. ఈ సందర్భంగా 'పూచో' యాప్‌ను ప్రారంభించారు అరవింద్ కేజ్రీవాల్. రిజిస్టర్డ్ ఆటో డ్రైవర్ల మొబైల్ నంబర్స్‌తో ఓ డేటాబేస్‌ను దిల్లీ ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ సిస్టమ్ అభివృద్ధి చేసింది. ఈ యాప్ ద్వారా ప్రయాణికులు డ్రైవర్ నంబర్‌కు కాల్ చేసి రైడ్ బుక్ చేసుకోవచ్చు.ఇదిలా ఉండగా, దిల్లీలో ఉన్న 70 అసెంబ్లీ స్థానాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు జరగనున్నాయి. బీజేపీ, కాంగ్రెస్‌తో హోరాహోరీగా పోరాడుతున్న ఆప్, వరుసగా మూడోసారి అధికారాన్ని దక్కించుకోవాలని తహతహలాడుతోంది.

## చెరువులను కబ్జా చేసి.. నిర్మాణాలు..!

మొదటిపేజీ తరువాయి..

ఆయా కంపెనీల పేర్లు ఏమిటో కూడా ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... ఈ అక్రమ నిర్మాణానికి సంబంధించి రెండు నెలల క్రితమే తాను మాట్లాడానని వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకుంటే కోర్టును ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు. రెండు నెలల క్రితం తాను మాట్లాడానని, ఆ తర్వాత పది రోజులకు... అనుమతులు ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లబోమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారని గుర్తు చేశారు.కానీ చెరువులను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తాను ఫిర్యాదు చేసిన ఐదు కంపెనీలకు అనుమతులు ఇచ్చిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనుమతులకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం... గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ కొత్త నాటకానికి తెరలేపిందని విమర్శించారు.అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఈ ఐదు సంస్థలకు సంబంధించి అనుమతులిచ్చిన అధికారులు, అండగా ఉన్న ప్రభుత్వ పెద్దలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూఆక్రమణలను అరికట్టేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావాల్సి ఉందన్నారు.

## హస్తినకు సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు.. రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే.. ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే.. మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈసారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్.. ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదలై నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి.. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజావాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

## పార్లమెంటులో కొనసాగుతున్న ప్రతిష్ఠంభన

మొదటిపేజీ తరువాయి..

సభలో ఎంపీలు పార్లమెంటు గౌరవాన్ని కాపాడేలా ప్రవర్తిస్తే.. ప్రజల్లోకి మంచి సందేశం వెళుతుంది అని ఆయన అన్నారు. పార్లమెంటులో విపక్షాల నిరసనలపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అసహనం వ్యక్తంచేశారు. 'మనది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. ప్రజల ఆశలు, ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. మనమందరం సభా గౌరవాన్ని కాపాడుకోవాలి. కానీ, గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలు బాగుండటం లేదు' అని ఆయన పేర్కొన్నారు. ఈక్రమంలోనే ఇరు సభలు రేపటికి వాయిదా పడ్డాయి. మరోవైపు సభ వాయిదా అనంతరం అదానీ వ్యవహారంపై కేంద్రప్రభుత్వం సమాధానం ఇవ్వాలని పార్లమెంటు వెలుపల ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తూ నిరసన చేశారు. సభలు వాయిదాల పర్వం నేపథ్యంలో పార్లమెంటు సజావుగా నడపకూడదని ప్రభుత్వం నిర్ణయించుకుందని కాంగ్రెస్ సీనియర్ నేత కెసి వేణుగోపాల్ విమర్శించారు. కాగా, మరోవైపు రాజ్యసభలో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. సభలో గందరగోళం నెలకొనడంతో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్ మధ్యాహ్నం 12 గంటలకు సభను వాయిదా వేశారు.

తిరిగి సభ పారంభమైనా మధ్యాహ్నం 1 గంటకు మరోసారి వాయిదాపడింది. ఇకపోతే పార్లమెంటులో మంగళవారం కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజ్యసభకు ఛైర్మన్‌గా ఉన్న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ పై కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈక్రమంలో ఆయన పక్షపాతిగా వ్యవహరిస్తున్నారంటూ ఆక్షేపించింది. ఈ అవిశ్వాస తీర్మాణానికి తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌తో సహా ఇండియా కూటమి నేతలు మద్దతిచ్చినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టేందుకు 50 మంది ఎంపీల మద్దతు కావాల్సి ఉంటుంది. అయితే, 70 మంది ఎంపీలు తమకు మద్దతుగా సంతకాలు చేశారని కాంగ్రెస్ నాయకురాలు రణజీత్ రంజన్ ఓ మీడియా సంస్థతో పేర్కొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షలు యథాతథం

మొదటిపేజీ తరువాయి..

చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండింటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

## ఈనెల 14న దొడ్డి కొమురయ్య భవనాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

మొదటిపేజీ తరువాయి..

కురుమ సంఘం ప్రతినిధులకు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం కు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వారికి కావాల్సిన వాహనాలను ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సభ స్థల పరిశీలన తదితర వాటిని జిల్లా కలెక్టర్,పోలీస్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. కురుమ సంఘం భవనానికి విద్యుత్ కనెక్షన్ త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వాటర్ కనెక్షన్స్ కి సంబంధించిన పేమెంట్ ను జిల్లా కలెక్టర్ చెల్లించాలని సూచించారు. సభ డయస్ ,బరికేడింగ్ , లైటింగ్ ,జనరేటర్ ,పార్కింగ్ తదితర వాటిపై ఆర్ అండ్ బి అధికారులకు సూచనలు చేశారు. స్టేజి డెకరేషన్ బ్యూటిఫికేషన్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్ తదితర వాటిపై సూచించారు. ఎల్ఈడి స్క్రీన్ ,బద్రత తో వచ్చేటువంటి ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పోలిసులకు ఆదేశించారు.


పవర్ సప్లై , సైట్ లెవెలింగ్విప్రూట్ ,పార్కింగ్ ,మెడికల్ క్యాంపు , అంబులెన్స్,సైనింగ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ,తాత్కాలిక మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని నర్సింగి మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.అన్ని విభాగాలను బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ సమన్వయం చేసుకోవాలని మంత్రి ప్రభాకర్ సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య ,ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ , బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయదేవి ,జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ఐ అండ్ పిఆర్ కమిషనర్ హరీష్ , ,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో తిరుమల శ్రీవారి ఆలయం నిర్మించండి

### టీటీడీ ఛైర్మన్‌కు హరీష్‌రావు వినతి

హైదరాబాద్,డిసెంబర్ 10 (వెలుతురు): తెలుగు ప్రజలంతా కలియుగ ప్రత్యక్ష దైవంగా కొలిచే తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం.. త్వరలోనే సిద్దిపేట లో కొలువు దీరనుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. తిరుపతి వెళ్లిన హరీశ్ రావు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడిని కలిశారు. సిద్దిపేట పట్టణంలోని కోమటి చెరువు ప్రాంతంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ నిర్మాణం చేపట్టాలని కోరారు. వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కోసం కోమటి చెరువు ప్రాంతంలో ఇప్పటికే.. 5 ఎకరాల 10 గుంటల స్థలాన్ని మంజూరు చేశామని టీటీడీ ఛైర్మన్‌తో హరీశ్‌రావు తెలిపారు. గతంలోనే టీటీడీకి చెందిన ఇంజనీరింగ్ అధికారులు కోమటి చెరువు ప్రాంతంలో పర్యటించి ఆలయ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారని బీఆర్ నాయుడికి తెలిపారు. అందులు అనుగుణంగానే ఆలయ నిర్మాణ నమునా, డిజైన్లను కూడా రూపొందించారని వివరించారు. తిరుపతి వెంకటేశ్వర స్వామిని తెలుగు ప్రజలంతా ఎంతో ఇష్టంగా కొలుస్తారని.. ఇలవేల్పుగా భావిస్తారని తెలిపారు. అలాంటి శ్రీవారి ఆలయం సిద్దిపేటలో నిర్మించడం గొప్ప అదృష్టమని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు.వచ్చే టీటీడీ బోర్డు మీటింగ్‌లో సిద్దిపేటలో వెంకటేశ్వర దేవాలయ నిర్మాణానికి ఆమోదం తెలిపేలా చొరవ తీసుకోవాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. కాగా.. ఆలయ నిర్మాణ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా బీఆర్ నాయుడినే రావాల్సిందిగా హరీష్ రావు కోరారు. అందుకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. వెంటనే చీఫ్ ఇంజనీర్ అధికారి, సంబంధిత అధికారులను పిలిచి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. దీంతో.. సిద్దిపేటలో త్వరలోనే.. తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడు కొలువుదీరనున్నాడన్న మాట.కాగా.. తిరుమల తిరుపతి



దేవస్థానం ఆధ్వర్యంలో.. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో తిరుమలేశుని దేవాలయాలు నిర్మించటమే కాకుండా పాడుబడిపోతున్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను పునరుద్ధరించే బృహత్కార్యాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. సిద్దిపేటలో కూడా టీటీడీ ఆలయాన్ని నిర్మించేందుకు గతంలోనే ప్రతిపాదన చేశారు. అందుకు కావాల్సిన స్థలాన్ని కూడా కేటాయించటం.. దాన్ని టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించటం, డిజైన్లు కూడా ఫైనల్ చేయటం జరిగిపోయాయి. అయితే.. తెలంగాణ, ఏపీల్లో ప్రభుత్వాలు మారటం, టీటీడీ బోర్డు కూడా మారిపోవటంతో.. ఈ నిర్మాణ పనులు పట్టాలెక్కలేదు. దీంతో.. హరీష్ రావే మరోసారి టీటీడీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లటం గమనార్హం.

## కరోనా మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు

### కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడింది

### సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం

### వ్యాక్సిన్ వల్ల తమ పిల్లలు మృతి చెందారంటూ పిటిషన్

న్యూఢిల్లీ,డిసెంబర్10(వెలుతురు): కరోనా సమయంలో కొవిడ్ వ్యాక్సిన్ ప్రజల ప్రాణాలను కాపాడిందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలిపింది. కరోనా వ్యాక్సిన్ కారణంగా తమ పిల్లలు మృతి చెందారంటూ ఇద్దరు మహిళల తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పీవీ వరాలేతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదనలు వినిపించారు. కొవిడ్-19 మహమ్మారి కనీవినీ ఎరగని విపత్తు అన్నారు. వ్యాక్సిన్ పంపిణీ కారణంగా ప్రజల ప్రాణాలు నిలబడ్డాయన్నారు. వ్యాక్సినేషన్, దాని దుష్ప్రభావాల అంశాన్ని సుప్రీంకోర్టు ఇప్పటికే సమగ్రంగా పరిశీలించిందన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ... వ్యాక్సిన్ విషయంలో ఎలాంటి వివాదం లేదని, కానీ ఆ వ్యాక్సినేషన్ తర్వాతే వారు చనిపోయారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వీరి మృతిపై నిపుణులతో కూడిన వైద్య బృందాన్ని ఏర్పాటు చేయడం, పోస్టుమార్టం నివేదికను ఇవ్వడం, నిర్దేశించిన కాల వ్యవధిలో దర్యాప్తు పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు. ఇరువురి వాదనలు విన్నసుప్రీంకోర్టు పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నట్లు తెలిపింది.

## సంజయ్ మల్హోత్రకు అభినందనలు


### మల్హోత్రకు అపారమైన అనుభవం ఉంది

### సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్

### ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్ వెల్లడి

### ఆర్బీఐ గవర్నర్‌గా చివరిరోజు శక్తికాంతదాస్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,డిసెంబర్10(వెలుతురు):



సైబర్ సెక్యూరిటీ అంశం సవాల్‌గా మారుతోందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంతదాస్ అన్నారు. ఆర్బీఐ గవర్నర్‌గా తన చివరిరోజున విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొత్త ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టనున్న సంజయ్ మల్హోత్రకు అభినందనలు తెలిపారు. ఆయనకు అపారమైన అనుభవం ఉందని, సీబీడీసీ, యూఎల్ఎక్స్ వంటి ఆర్బీఐ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించే సత్తా ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, సైబర్ సెక్యూరిటీ ఆర్బీఐ ముందున్న అతిపెద్ద సవాల్ అన్నారు. సైబర్ హెచ్చరికలను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి కొత్త టెక్నాలజీని ఉపయోగించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే, ద్రవ్యోల్బణం, వృద్ధి మధ్య సమతుల్యతలను పునరుద్ధరించడం అత్యంత ముఖ్యమైన విషయమన్నారు. గత నాలుగేళ్లుగా కూరగాయల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, దీంతో గత అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 14 నెలల గరిష్ఠస్థాయి 6.21 శాతానికి పెరిగిందన్నారు.ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర బ్యాంకు బృందానికి ఆయన ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు పదవీ విరమణ చేయనున్నానని... ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు అని పేర్కొన్నారు. దేశానికి సేవ చేసే అవకాశం కల్పించిన మోదీకి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. ఆర్థికమంత్రిత్వ శాఖ, ఆర్బీఐ మధ్య గత ఆరేళ్లుగా సమన్వయం బాగుందని పేర్కొన్నారు.

## కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ కన్నుమూత

### సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు





బెంగళూరు,డిసెంబర్10(వెలుతురు): కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్ను మూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారుజామున బెంగళూరులోని సదాశివ నగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఎస్ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం 3 రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుతమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారు' అని ఎక్స్ వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971-2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999- 2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.

## మోహన్‌బాబు నివాసంలో మంచు మనోజ్‌పై దాడి

మొదటిపేజీ తరువాయి..

మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్‌పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడిపోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్‌పై కేసు నమోదైంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్‌తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్‌లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్‌కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు. పోలీసుల ఏకపక్ష ధోరణిని ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో తన భార్యతో పాటు 7 నెలల కుమార్తెను లాగడం అమానుషం అంటూ మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ బాబు నివాసం వద్ద నుంచి మనోజ్ వెళ్లిపోయిన తర్వాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మనోజ్ బౌన్సర్లకు, విష్ణు బౌన్సర్లకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. జోక్యం చేసుకున్న విష్ణు ఇరువర్గాల బౌన్సర్లకు సర్దిచెప్పి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మనోజ్ తరఫు బౌన్సర్లను విష్ణు గేటు బయటకు పంపించారు. అనంతరం ఆయన తరఫు బౌన్సర్లను మందలించారు. ఈ క్రమంలో మనోజ్ తరఫు బౌన్సర్లను కూడా భూమా మౌనిక మందలించారు. ఘర్షణ వాతావరణం తలెత్తేలా ప్రవర్తించొద్దని సూచించారు.అనంతరం బౌన్సర్లంతా గేటులోపలికి వెళ్లారు. ఇదిలా ఉండగా మోహన్‌బాబు నివాసానికి ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ గురువారెడ్డి చేరుకున్నారు. మోహన్ బాబు వాంగ్మూలం నమోదు చేసుకుని వెళ్లిపోయారు. అనంతర ఓ న్యాయవాది మోహన్‌బాబు ఇంట్లోకి వెళ్లారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి, చట్టప్రకారం ముందుకెళ్లాల్సిన తీరు గురించి మోహన్‌బాబు న్యాయవాదితో చర్చించినట్లు సమాచారం. మరోవైపు ఏ కుటుంబంలోనైన గొడవలు సర్వసాధారణమని ఎంతో మంది కుటుంబాల్లో వివాదాలను పరిష్కరించి కలిపానని మోహన్ బాబు తెలిపారు. తమ కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని కూడా సామరస్యంగా పరిష్కరించుకుంటామని వెల్లడించారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగావున్నాయి. ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటంలో తనకు న్యాయం జరిగే వరకూ ఎక్కడివరకైనా వెళ్తానని మనోజ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే భార్య మౌనికతో వెళ్లి డీజీపీ జితేందర్‌ను కలిశారు. పోలీసుల తీరుతో పాటు తనకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. ఇక ఈ ఘటనలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.



# కావాలనే లోక్ సభను వాయిదాలు వేస్తున్నారు

## - భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:**
ప్రతిపక్షాలు( ఇండియా కూటమి) ఎంపీలు లోక్ సభను నడిపించాలని ముందుకు వెళుతుంటే కావాలని స్పీకర్ సభను వాయిదా వేస్తున్నారని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు, ఆయన మంగళ వారం లోక్ సభ వెలుపల మీడియాతో మాట్లాడారు. అధికార పార్టీ ఎంపీలకు అవకాశం ఇచ్చి వాళ్ళ తోటి ప్రతిపక్షాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మంగళ వారం కూడా సభ నడవకుండా వాయిదా వేశారని ఇది దుర్మార్గ చర్యగా కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు,కావాలని సభను వాయిదా వేయడం జరిగిందన్నారు,
ఇండియా కూటమి ఎంపీల వల్లనే సభ వాయిదా వేయడం జరుగుతుందని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఎన్డీఏ ప్రభుత్వానికి హౌస్ నడిపించాలని ఉద్దేశం లేదన్నారు. శీతాకాల సమావేశాలలో ఆదాని ఇష్యూ, సంబల్ అంశం గాని చర్చ చేయొద్దని ఉద్దేశమే వాళ్ళదని ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు, ప్రశ్నోత్తరాలు సమయం నడపాలని మేము ఎంత ప్రయత్నం చేసినా నడవకుండా వాయిదా వేస్తున్నారని ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు.



# పెళ్లి అయిన వెంటనే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించాలి

## - ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు డిసెంబర్ 10:**
పెళ్లి అయిన వెంటనే లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందిస్తే వారికి కొంత ఇబ్బంది ఉండదని ప్రభుత్వం ఆ విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పాయల శంకర్ పేర్కొన్నారు మంగళవారం ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదిలాబాద్ అర్బన్, రూరల్, మావల మండలాలకు చెందిన 191 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలలో మధ్య దళారులను నమ్మవద్దని సూచించారు. ఎవరికి కూడా ఒక రూపాయి కుడ ఇచ్చే అవసరం లేదని సంక్షేమ పథకాలు లబ్ధిదారుల హక్కు అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఎంతో కష్టపడి ఆడపిల్ల పెళ్లి చేస్తారన్నారు. తాను అందరికీ ఎమ్మెల్యేనని ఓటు వేసిన వెయ్యకున్న అందరి సంక్షేమం కోసం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు బిజెపి కౌన్సిలర్లు తదితరులున్నారు

# ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో జరిగిన బీరప్ప పుస్తకావిష్కరణ

## - కార్యక్రమంలో పాల్గొన్న కంచె ఐలయ్య జర్నలిస్ట్ యాదగిరి, మధు యాష్కీ

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:**
ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో మంగళ వారం నిర్వహించిన బీరప్ప పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ప్రొఫెసర్ కంచె ఐలయ్య ,సీనియర్ జర్నలిస్ట్ పాశం



యాదగిరి లతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు. మరుగున పడిపోయిన బీరప్ప చరిత్రను పుస్తక ఆవిష్కరణ ద్వారా వెలుగులోకి తీసుకురావడం మంచి పరిణామని మధు యాష్కీ అన్నారు. ఎంత ఎదిగిన తమ వర్గ ప్రజలను మరువకూడదన్నారు. పేద వర్గాలన్నీ ఐక్యంగా ఉన్నప్పుడే రాజ్యాధికారం సాధ్యమని సూచించారు. తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఏర్పడిందని సంపూర్ణ సామాజిక తెలంగాణ ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్

**నారాయణపురం, వెలుతురు డిసెంబర్ 10:**
సంస్థాన్ నారాయణపురం మండలం మహ్మదాబాద్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పచ్చిపాల చిన్న పాపయ్య - పద్మ గార్ల కుమార్తె పావని నూతన దంపతులను ఈరోజు వారి ఇంటికి వెళ్లి ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్.



# తెలంగాణ గెజిటెడ్ అధికారుల నగర శాఖ కార్యవర్గ సమావేశం

**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్ 10:**
తెలంగాణ గెజిటెడ్ అధికారుల నగర శాఖ కార్యవర్గ సమావేశం నాంపల్లి గృహకల్పలోని గెజిటెడ్ భవనం నందు అధ్యకులు గండూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. కార్యదర్శి ఎస్ నిరంజన్ రెడ్డి సమావేశాన్ని ప్రారంభించిన ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, నగర శాఖ వివిధ యూనిట్ల కార్యవర్గం, అధ్యక్ష, కార్యదర్శులు మరియు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు ఏ సత్యనారాయణ విచ్చేశారు. పలు ముఖ్యమైన విషయాలపై విస్తృతమైన చర్చ అనంతరం క్రింది తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.
పెండింగ్ లో ఉన్న నాలుగు (4) డి ఏ లను వెంటనే విడుదల చేయాలని తీర్మానించనైనది.ప్రభుత్వం మరియు ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తి లో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇ.హెచ్.ఎస్) ను వెంటనే అమలు పరచాలి. ట్రస్ట్ లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం ఉండాలని తీర్మానించనైనది.
రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని తీర్మానించనైనది.ఆర్థిక శాఖ (ఈ-కుబేర్) లో పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని తీర్మానించనైనది.ఎహ్.ఓ.డి. ఉద్యోగుల ను 12.5% కోటను పునరుద్ధరించి సెక్రటేరియట్‌లోకి తీసుకోవాలని తీర్మానించనైనది. పి.ఆర్.సి. రిపోర్ట్ ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు తెలంగాణ రెండవ పి.ఆర్.సి. ని వెంటనే అమలు చేయా లని తీర్మానించనైనది,అద్దె వాహనాల కు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.34 వేల ను 2012 లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. డీజిల్ ధరలు రెట్టింపు అయినందున కనీసం రూ.50 వేలకు




పెంచాలని తీర్మానించనైనది.ఈ సందర్భంగా నగర శాఖ డైరీ మరియు క్యాలెండర్ లను డిసెంబర్ 31 లోపే మన ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవ శ్రీ అనుముల రేవంత్ రెడ్డి గారెచే ఆవిష్కరింప చేయాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించడం జరిగినది. పైతీర్మానాలను కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఈ కార్యవర్గ సమావేశంలో కేంద్ర సంఘ మహిళా ప్రతినిధి దీపా రెడ్డి, ఏ. పరమేశ్వర రెడ్డి, అసోసియేట్ అధ్యకురాలు సి హెచ్ శిరీష, కోశాధికారి స్వర్ణలత, సెక్రటరీ ఎస్ నిరంజన్ రెడ్డి, ఇతర నాయకులు డా. బాబు, ఎం లావణ్య, డి. శివ కుమార్, వై. శ్రీనివాస్,పి యాదగిరి, సి ప్రభాకర శ్రీవాస్తవ, ఎస్ వెంకటేశ్వర్లు, ఎన్ జె సైదులు,ఆర్ నరసింహ చారి, శ్రీమతి ఉమారాణి, శ్రీమతి సి హెచ్ లలిత రాణి, బి వెంకటేశ్వర్లు, వి సముజ్వల, జి గంగిరెడ్డి,బి వెంకటేశ్వర్లు,ఎస్ శ్రీనివాసులు పద్మలతా బీమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో రేవంత్‌కు గుణపాఠం తప్పదు : కవిత

## స్వార్థ రాజకీయాల కోసం విగ్రహాలు మార్చడం బాధాకరం

## కేసీఆర్ పోరాటాన్ని రూపుమాపేలా సీఎం రేవంత్ ప్రయత్నాలు

**హైదరాబాద్, డిసెంబర్ 10 (వెలుతురు):** స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ ఉద్యమసమయం నుంచి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఎంతో బాధాకరమని, దీనిని తెలంగాణ ప్రజలు హర్షించరని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కేసీఆర్ చేసిన ఉద్యమాన్ని పూర్తిగా మర్చిపోవటానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ కేసీఆర్ తెలంగాణ ప్రజల్లో గుండెల్లో ఎప్పటికీ ఉంటాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహం మార్పునకు నిరసనగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే తమ తల్లి అని, హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు భయపడేవారు ఎవరూలేరన్నారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యమకారులంతా కలిసి ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మార్చింది. జొన్నలు, మక్కలు ఇతర రాష్ట్రాల్లో కూడా పండుతాయి. పూలనే పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది. తెలంగాణ తల్లి చేతి నుంచి బతుకమ్మను తొలగించారు. తెలంగాణ ప్రత్యేకతే బతుకమ్మ. మహిళలకేమో విగ్రహాలు.. మగవాళ్లకేమో వరాలా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లిని మార్చి కాంగ్రెస్



తల్లిని ఏర్పాటు చేసుకున్నారని చెప్పారు. 9 మంది తెలంగాణ కవులు, కళాకారులకు స్థలాలు, డబ్బులిస్తామన్నరు. గుర్తింపునకు మల్లు స్వరాజ్యం, విమలక్క, సంధ్య పనికిరారా అని ప్రశ్నించారు. గ్రాండ్‌గా ఉండే తల్లిని తీసేసి.. బీద తల్లిని పెట్టినమని రేవంత్ గొప్పలు చెప్తుండు. తెలంగాణ మహిళలు ఎప్పటికీ పేదగానే ఉండాలా అన్ని ప్రశ్నించారు. మీ నోటి నుంచి ఎరుకల నాంచారమ్మ, బీడీ కార్మికుల మహిళల పేరు రాలేదన్నారు. ఉద్యమ కాలంలో ఏర్పాటు చేసుకున్న తెలంగాణ తల్లిని మార్చారని విమర్శించారు. విగ్రహం పెట్టామని చెప్పి సామన్య మహిళలకు ఇచ్చిన హామీలు ఎగ్గొడతారా అని నిలదీశారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని చెప్పారు. ఉద్యమ తల్లే మా తల్లి.. హస్తం గుర్తు తల్లిని ఆమోదించేది లేదన్నారు. రేవంత్ పిట్ట బెదిరింపులకు ఎవరూ భయపడరని తెలిపారు.




# ఇది ప్రజాపాలన కాదు.. ప్రజాపీడిత పాలన

## కాంగ్రెస్ ఒక్క హామీని సక్కగా నిలబెట్టుకోలేదు : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్ 10 (వెలుతురు):**
కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా అధికారంలోకి రావాలని ఇష్టంవచ్చినట్లు హామీలు ఇచ్చి ఇప్పుడు అమలు చేయటానికి నానా కారణాలు చెబుతుందని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజా పీడిత పాలన అని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజల వేదన అరణ్య రోదనగానే మిగిలిందని విమర్శించారు. రైతులను చెరబట్టారని, పేదల ఇండ్లు కూలగొట్టారని ధ్వజమెత్తారు. రైతుబంధు ఎత్తేశారని, రైతుబీమాకు పాతరేశారని, కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ మాయం చేశారని, అమ్మవడిని ఆగం చేశారని దుయ్యబట్టారు. నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని, ఏక్ పోలీస్ అన్న పోలీసులను అణగదొక్కారని చెప్పారు. హామీల అమలు అడిగిన ఆడబిడ్డలు, ఆశాలను అవమా నించారని మండిపడ్డారు. టీఎస్ టీజీగా చేసి చార్మినార్, కాకతీయ కళాతోరణాలను తొలగించారన్నారు. తెలంగాణ బిడ్డలు లాఠీలకు, తూటాలకు ఎదురొడ్డి ఆత్మబలిదానాలతో ఉద్యమిస్తున్నప్పుడు.. సమైక్యవాదుల పంచనచేరి వంచన చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార అహంకారంతో ఇప్పుడు ఏకంగా అమ్మనే మార్చారని విమర్శించారు. చరిత్రను చెరిపేస్తామన్న భ్రమలో తెలంగాణ ప్రజలను ఏమారుస్తాం అనుకుంటే పొరపాటేనని చెప్పారు. తెలంగాణ అన్నీ గమనిస్తున్నది, కాలంబు రాగానే కాటేసి తీరుతుందన్నారు.

# ఉపాధ్యాయుల ఫొటోలు అందరికీ కనిపించేలా బడుల్లో ప్రదర్శించాలి

## విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ

**హైదరాబాద్, డిసెంబర్ 10 (వెలుతురు):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్, తెలంగాణ గురుకుల విద్యాసంస్థలకు రాష్ట్ర సర్కార్ కీలక ప్రకటన జారీ చేసింది. ఆయా పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఫొటోలను అందరికీ కనిపించే విధంగా బడుల్లో ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవీ నరసింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే కొన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నియమించిన టీచర్ల స్థానంలో ఇతర ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నారని విద్యాశాఖకు ఫిర్యాదులు అందాయని. ఇలా ఒకరికి బదులు మరొకరు పని చేస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులు తమ ఫొటోలను ఆయా పాఠశాలల్లో ప్రదర్శించాలని కేంద్ర విద్యాశాఖ పలుమార్లు ఆదేశించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కూడా పాఠశాలల్లో టీచర్ల ఫొటోలు ప్రదర్శించాలని తాజాగా ఆదేశాలు జారీ చేసింది. ఖమ్మం జిల్లాలోని కొన్ని మారుమూల ప్రాంతాల్లో కొందరు సీనియర్ టీచర్లు ఆయా గ్రామాలకు చెందిన యువతీ యువకులకు రూ.10 వేల వరకు ఇచ్చి, వారిని బోధకులుగా నియమించినట్లు తమ దృష్టికి వచ్చిందని.. ఇదే తరహాలో హైదరాబాద్‌తోపాటు మరికొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు ఇతర డ్యూటీ (ఓడీ) సౌకర్యం లేకున్నా పాఠశాలలకు నెలల తరబడి హాజరు కావడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో ఇదే మాదిరి ప్రైవేట్ వ్యక్తులు టీచర్లుగా పనిచేస్తున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ విధమైన తప్పిదాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, తప్పనిసరిగా అన్ని పాఠశాలలు తమ ప్రాంగణాల్లో అక్కడ పనిచేసే టీచర్ల ఫొటోలను ప్రదర్శించాలని పాఠశాల విద్యాశాఖ అదేశించింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ఎమ్మెస్సీ యోగా ప్రవేశాల గడువును పెంపొందిస్తూ ప్రకటన జారీ అయ్యింది. ఎమ్మెస్సీ యోగా మొదటి ఏడాది, డిప్లొమా ఇన్ యోగాలో చేరేందుకు డిసెంబరు 16 వరకు గడువు పెంచినట్లు వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జాన్సన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ రెండో ఏడాదిలో చేరేందుకు పీజీ డిప్లొమా పూర్తి చేయాలన్నారు. ఇతర వివరాలను ఏఎన్‌యూ అధికారిక వెబ్‌సైట్ లో ఉంచామని జాన్సన్ వెల్లడించారు.




# మోహన్‌బాబుకు రాచకొండ పోలీసుల నోటీసులు

## బుధవారం సీపీ కార్యాలయంకు హాజరు కావాలని పోలీసులు నోటీస్

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:**
మీడియా పై జరిగిన దాడి పై స్పందించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు బుధ వారం ఉదయం సీపీ కార్యాలయానికి హాజరు కావాలని మంచు మోహన్ బాబుకు నోటీసులు జారీ చేశారు. అంతే కాకుండా మోహన్ బాబుకు ఉన్న వ్యక్తిగత గన్ ను స్వాధీనం చేసుకున్నట్లుగా పోలీసులు అధికారులు తెలిపారు,ఇదే సమయంలో అస్వస్థతకు గురైన మోహన్ బాబు ను హుటా హుటిన గచ్చిబౌలి లోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆయనకు హై బీపీ ఉందని వైద్యులు చెప్పడంతో పాటుగా చికిత్స అందిస్తున్నారు, కాగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మోహన్ బాబు బుధ వారం ఉదయం ఆయన పోలీసుల ముందు హాజరు కావాల్సి ఉండగా అవుతారో లేదో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది.

# మోహన్‌బాబు ఇంటి ముందు జర్నలిస్టుల ఆందోళన

## మోహన్ బాబుపై రౌడీ షీట్ ఓపెన్ చేయాలని డిమాండ్

## గాయపడిన జర్నలిస్ట్ రంజిత్‌కు మద్దతుగా నినాదాలు

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, డిసెంబర్ 10:**
మీడియా పై దాడి చేసిన సినిమా నటుడు మంచు మోహన్ బాబు ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ మోహన్ బాబు ఇంటి ముందు జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. మోహన్ బాబును పోలీసులు అరెస్టు చేసి మర్డర్ కేసును నమోదు చేయాలని డిమాండ్ చేశారు, దాడి జరిగిన సంఘటనలో



గాయపడిన జర్నలిస్ట్ రంజిత్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఆయనకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, అలాగే హత్య యత్నం కింద మోహన్ బాబు పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, మీడియా ప్రతినిధులపై విరుచుకుపడి దాడి చేసిన మోహన్ బాబు తో పాటు ఆయన అనుచరులపై కఠినమైన చట్టాలు అమలు చేయాలి లేని పక్షంలో తాము రాష్ట్ర వ్యాప్తం గా పోరాటం చేస్తామన్నారు, కాగా దాడి ఘటనలో గాయపడిన రజిత్ కు తీవ్రమైన చెవి నొప్పితో బాధపడుతున్నట్లుగా వైద్యులు వెల్లడించారు.

# సంపాదకీయం

## విజయోత్సవాలు ముగిశాయి... హామీల సంగతేంది!

రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుని ఘనంగా విజయోత్సవ సంబరాలు చేసుకుంది. ఇందులో తప్పు పట్టవలసినది ఏమీ లేదు. ఐతే, విజయోత్సవాలు జరుపుకునే సందర్భంలో తాము ఏం సాధించాం అనేది చెప్పడం సంప్రదాయం. ఈ సంవత్సర కాలంలో ఏమైనా పొరపాట్లు చేశామా, తప్పుడు నిర్ణయాలు తీసుకున్నామా అని ఆత్మ పరిశీలన చేసుకోవాల్సన సందర్భం కూడా ఇదే. అయితే అధికార పార్టీలు సత్సంప్రదాయన్ని పాటించటం లేదు అనేది నిజం. పాలక పార్టీలు బలహీనపడడానికి కారణం కూడా ఇదే. ఇందుకు బీఆర్ఎస్ ఓటమే ఒక పెద్ద ఉదాహరణ. అధికారంలో ఉన్నపుడు ఆత్మపరిశీలన చేసుకొని ప్రజాభిప్రాయాన్ని అంచనా వేసుకుంటూ ముందుకు వెళ్లి వుంటే అంత సులభంగా ఓడిపోయేది కాదేమో. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో కొన్ని వాగ్దానాలు చేసింది. గెలిచిన తర్వాత ఆ వాగ్దానాలను అమలు చేయడానికి నానా తంటాలు పడుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల మీద వడ్డీలు కట్టడం, అలాగే అప్పులో కొంతభాగం తీర్చడంలో ఆర్థిక వెసులుబాటు లేకుండా పోయింది. రైతాంగం అప్పలు మాఫీ చేయడానికి ఎంత ఇబ్బందిపడ్డారో చూసాం. ఈ రుణ మాఫీ సైతం రైతులు అందరికీ చేయలేకపోయారు. ఇక కౌలు రైతుల రుణాల సమస్య తీవ్ర సవాలుగానే ఉంది. కాంగ్రెస్ ఏడాది పాలనలో కౌలు రైతులు కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాబట్టి, రైతుల దురవస్థలను తొలగించాల్సింది ప్రభుత్వమే.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగానే అమలు చేస్తోంది. గ్యాస్ సబ్సిడీ ఇస్తున్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ సరఫరా చేస్తున్నారు, ఆరోగ్యశ్రీ పథకాన్ని విస్తరించి పరిమితిని పదిలక్షలు చేసారు. అందరికీ నాణ్యమైన వైద్యం ప్రభుత్వ రంగంలో అందేలా చర్యలు తీసుకోవాలి. ఈ చర్యలు తీసుకున్నా తెలంగాణ ప్రభుత్వం తనకు తాను కొన్ని సమస్యలను సృష్టించుకుంటున్నది.

పారిశ్రామికీకరణలో భాగంగా అమెరికా వెళ్ళి పారిశ్రామికవేత్తలతో చర్చలు జరిపింది. చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చాయి ఫార్మా కంపెనీలు. కాని ప్రపంచంలో చాలా దేశాలు ఈ పరిశ్రమను వదులుకుంటున్నాయి. మందుల ఉత్పత్తి చాలా ఖర్చుతో కూడుకున్నది.. ఫార్మా పరిశ్రమలు విసర్జించే వ్యర్థ, విష పదార్థాలు పర్యావరణ భద్రతకు హాని చేకూర్చేవి.



జల, వాయు కాలుష్యాలు సరేసరి. అందుకే సంపన్న దేశాలు ఆ పరిశ్రమలను అభివృద్ధి చెందుతున్న దేశాలకు తరలిస్తున్నాయి. కనుకనే భారత్ లాటి వర్ధమాన దేశాలు అడిగనదే తడవుగా చాలా పెద్ద ఎత్తున వస్తాయి. ఈ పరిశ్రమ అనుభవం దాని పర్యవసానం మన పటాన్‌చెరువు ప్రాంతాన్ని చూస్తే అర్థమవుతుంది. అలాగే ఇంధన సమృద్ధిని సమకూర్చు కోవడానికి ఇథనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దాంట్లో భాగంగా తెలంగాణలో ఇలాంటి ముప్పై పరిశ్రమలు పెట్టాలనుకుం టున్నారు. రాష్ట్ర పాలకులు ఈ నిర్ణయాలు అమలు చేసేముందు నారాయణపేట జిల్లా చిత్తనూరు వెళ్ళి అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు చూస్తే ఫార్మా పరిశ్రమను ప్రోత్సహించరు. మనం మన అనుభవాల నుండి ఎందుకు నేర్చుకోవడం లేదనేది ఒక చిక్కు ప్రశ్న.ఏ సమాజ అభివృద్ధికైనా విద్య, వైద్యం చాలా కీలకమైనవి. బీఆర్ఎస్ సర్కార్‌ని ఏ తప్పుకు అయినా క్షమించవచ్చు కాని విద్యారంగ విధ్వంసం విషయంలో క్షమించడం చాలా కష్టం. తెలంగాణలోని ఏ విశ్వవిద్యాలయం గురించీ ఇప్పుడు గర్వంగా చెప్పుకోలేం. ఒకనాడు ఉస్మానియా విశ్వవిద్యాల యం దేశంలో అత్యంత ప్రతిష్ఠ గల ఐదారు విశ్వవిద్యాలయాలలో ఒకటి. బీఆర్ఎస్ ఎందుకు విద్యను ఇంత నిర్లక్ష్యం చేసిందో అర్థం కాదు. ఆ పార్టీ ఓటమికి అదొక బలమైన కారణం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తూనే విద్యావేత్తలు కలిసి ఈ సమస్యను ప్రస్తుత ప్రభుత్వానికి చాలా విపులంగా చెప్పారు. విద్యకు తమ మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన మేరకు 15శాతం బ్జడెట్‌లో కేటాయించాలని కోరారు. మరి 2024?25 వార్షిక బ్జడెట్‌లో గత బ్జడెట్ కంటే కేవలం 0.7శాతం మాత్రమే పెంచారు. విద్యా కమిషన్ నొకదాన్ని ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం పదేపదే చెప్పింది. ఎట్టకేలకు నియమించింది. కమిషన్ ఒకవైపు తన కర్తవ్య నిర్వహణ చేస్తున్న క్రమంలోనే స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, ఫాషన్ యూనివర్సిటీ అని ప్రకటించారు. ఇలాంటి విశ్వవిద్యాలయాలు ప్రారంభించినపుడు వాటి సాధకబాధకాల గురించి కమిషన్‌కి నివేదిస్తే ఆ నిపుణల సంఘం వాటిని పరిశీలించి ఇచ్చే సలహాల మేరకు విధాన నిర్ణయం చేయడం మంచిది.

ఇక నిరుద్యోగ విషయం ఇదొక అంతు లేని సమస్య. నయా ఆర్థిక విధానాలు ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగుల సంఖ్యను పెంచుతున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నియామకాలు ఒక నినాదంగా ముందుకు వచ్చాయి. రాష్ట్రంలో కొన్ని వేల ఉద్యోగాలకి లక్షల మంది పోటీపడుతున్నారు. ప్రభుత్వం అందరికీ ఉద్యోగాలు ఇవ్వలేకపోవచ్చు కాని ఒక సమగ్రమైన ఎంప్లాయ్‌మెంట్ పాలసీ ఉండాలి. ఏ ఏ పరిశ్రమలు ఎక్కువ ఉద్యోగాలను సృష్టించగలవో పరిగణనలోకి తీసుకోవాలి. ఎలాంటి పారిశ్రామిక విధానం కావాలో సమగ్ర సమాలోచనలతో నిర్ణయించుకోవాలి. మొన్నటి ఎన్నికల్లో నిరుద్యోగ యువత కాంగ్రెస్ పార్టీ గెలుపుకి చాలా శ్రమపడింది. కాంగ్రెస్ నిపుణులతో ఒక కమిటీ వేసి ఈ మొత్తం సమస్యకు పరిష్కారమేమిటో సలహా ఇవ్వవలసిందిగా కాంగ్రెస్ కోరాలి. ఆ పార్టీ అధికారంలో ఒక ఏడాది కాలాన్ని పూర్తిచేసుకున్న సందర్భంలో ప్రభుత్వ సాఫల్య వైఫల్యాలను నిష్కర్షగా చెప్పడం సముచితం. పార్టీ హితవరులు చేసే హెచ్చరికల మేరకు ప్రభుత్వపరంగా జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని సుపరిపాలననందించడం తెలంగాణలోను, దేశ వ్యాప్తంగాను జాతీయ కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తుకు అత్యవసరం.

## శ్రీశైలంలో స్వామివారి దర్శనవేళల్లో మార్పులు

శ్రీశైలం మల్లన్న భక్తులకు దేవస్థానం శుభవార్త చెప్పింది. శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనవేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయి. మామూలుగా శ్రీశైలం వెళ్లే భక్తులకు స్వామివారి స్పర్శ దర్శన భాగ్యం కల్పిస్తుంటారు. అయితే పండుగ వేళల్లో, రద్దీ ఎక్కువగా ఉన్న సమయాల్లో, వారంతరాల్లో మాత్రం స్పర్శ దర్శనానికి అనుమతి నిరాకరిస్తారు ఆలయ అధికారులు. భక్తుల రద్దీ నేపథ్యంలో ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటుంటారు. అయితే స్వామి వారి స్పర్శ దర్శనంపై ఈవో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై ఎప్పుడూ కూడా స్వామి వారి స్పర్శ దర్శనం కలిగేలా నిర్ణయం తీసుకున్నారు. శ్రీశైలంకు వచ్చిన భక్తులు స్వామి వారి స్పర్శ దర్శనం కల్పించే వెసులుబాటును కల్పించారు నూతన ఈవో. శ్రీశైలం ఆలయ దర్శన వేళల్లో మార్పులు చేస్తూ ఈఓ శ్రీనివాసరావు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం మారిన వేళలను మీడియాకు తెలియజేశారు ఈవో. ఇకపై భక్తుల రద్దీ రోజుల్లోనూ స్పర్శ దర్శనం కల్పిస్తూ నూతన ఈవో ఎం.శ్రీనివాసరావు నిర్ణయం తీసుకున్నారు. గతంలో శని, ఆది, సోమవారాలు పర్వదినాలలో భక్తుల రద్దీ దృష్ట్యా స్పర్శదర్శనాలు, అభిషేకాలు నిలివేస్తూ దేవస్థానం ప్రకటించింది.

అయితే స్పర్శ దర్శనాలు కల్పించాలని తరచూ భక్తులు అధికారులకు వినతి చేస్తూ వచ్చారు. భక్తుల విజ్ఞప్తి మేరకు దేవస్థానం వైదిక కమిటీ, అధికారులతో చర్చించి స్పర్శ దర్శనానికి మాత్రమే ఈవో అవకాశం కల్పించారు. రద్దీ రోజుల్లో నాలుగు విడతలు అలంకార దర్శనం, మూడు విడతలు స్పర్శ దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు ఈవో ప్రకటించారు. శని, ఆది, సోమవారంతో పాటు సెలవులో కూడా స్పర్శ దర్శనానికి అవకాశం కల్పించారు. అలాగే ఈ సర్పదర్శనానికి గతంలో మాదిరిగానే టికెట్లు ఆన్‌లైన్ ద్వారానే పొందేలా దేవస్థానం అధికారులు ఏర్పాటు చేశారు. కాగా.. నిన్న శ్రీశైలం ఆలయంలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. సోమవారం స్వామివారికి ఎంతో ఇష్టమైన రోజు కావడంతో ఆ దేవదేవుడిని దర్శించుకునేందుకు శ్రీశైలానికి భక్తులు తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి ఆ శంభోశంకురుడి దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్నారు. అయితే భక్తుల రద్దీ నేపథ్యంలో స్వామివారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతించారు ఆలయ అధికారులు. దీంతో స్వామి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. అలాగే క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## సురక్షిత ట్రాకులు, స్మార్ట్ రైళ్లు

# “ముందున్నవి సురక్షిత ప్రయాణాలే”

- అనిల్ కుమార్ ఖండేల్‌వాల్
(ఐఆర్ఎస్ఈ - 1987)
రిటైర్డ్ ఎక్స్-అఫీషియో సెక్రటరీ,
భారత ప్రభుత్వం





భారతీయుల రైలు ప్రయాణం మునుపెన్నడూ లేనంత సురక్షితంగా మారింది. గత దశాబ్ద కాలంగా అమలు చేస్తున్న ఆలోచనాత్మక కార్యక్రమాలు గణనీమైన ఫలితాలను ఇస్తున్నాయి. భారత్ కంటే ఎక్కువ మందిని రైల్వేల ద్వారా గమ్యస్థానాలకు చేర్చే సామర్థ్యం ఏ దేశానికీ లేదు. ఇది నిజంగా అభినందనీయమే. ఏటా లక్ష కోట్ల ప్యాసింజర్ కిలోమీటర్ల (పీకేఎం) దూరంతో, 685 కోట్ల మంది ప్రయాణీకులను గమ్యస్థానాలకు రైల్వేలు చేరవేస్తున్నాయి. ఈ ఘనత అసమానమైనది. మనకంటే రైల్వే వ్యవస్థ విస్తృతి, జనాభా ఎక్కువగా ఉన్న పొరుగు దేశం చైనాలో కూడా భారతీయ రైల్వేల్లో ప్రయాణించేవారితో పోలిస్తే సగం మంది (300 కోట్ల) మాత్రమే ప్రయాణిస్తున్నారు.

రైలు ప్రమాదాల సంఖ్య 2000-01లో 473 ఉండగా 2023-24 నాటికి 40కి తగ్గింది. భద్రతా ప్రమాణాలు ఎంత మెరుగయ్యాయి చెప్పడానికి ఇదే నిదర్శనం. ట్రాకులను మెరుగు పరచడం, మానవరహిత లెవెల్ క్రాసింగ్‌లను తొలగించడం, వంతెనల సామర్థ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించడం, స్టేషన్లను డిజిటలైజ్ చేయడం లాంటి వాటిపై దృష్టి సారించి చేపట్టిన చర్యల కారణంగా ఈ పురోగతి సాధ్యమైంది.

ప్రయాణీకుల సంఖ్యను, రైలు పట్టాల పొడవును పరిగణన లోనికి తీసుకున్నప్పుడు ఈ విజయాలు మరింత గొప్పగా అనిపిస్తాయి. రోజుకి సగటున రెండు కోట్ల మంది ప్రజలు 70,000 రూట్ కిలోమీటర్ల (ఆర్‌కేఎం) దూరం ప్రయాణిస్తు న్నారు. రద్దీ ఎక్కువగా ఉండే సీజన్లో ఈ సంఖ్య రోజుకి 3 కోట్లకు చేరుకుంటుంది. ఇది మరో ప్రపంచ రికార్డు.

భారతదేశం తన జనాభాలో సుమారు 2 శాతం మందిని రైల్వేల ద్వారా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తోంది. ఇది చైనాలో 0.58 శాతం కాగా అమెరికాలో 0.09 శాతంగా ఉంది.

ప్రపంచవ్యాప్తంగా ఎన్ని పటిష్ట భద్రతా చర్యలు చేపడుతున్నప్పటికీ రైల్వే ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. రైలు ప్రయాణాలు ఆరంభమైననాటి నుంచి ఆదర్శవంత మైనదిగా భావిస్తున్న సున్నా ప్రమాదాల స్థాయిని ఇప్పటి వరకు ఏ పెద్ద వ్యవస్థా సాధించలేకపోయింది. భారతీయ రైల్వే వ్యవస్థ (ఐఆర్)లో నాలుగో వంతు మాత్రమే ఉండే ఆస్ట్రేలియా రైల్వేల్లో 2022 - 23 ఆర్థిక సంవత్సరంలో రైలు పట్టాలు తప్పిన సంఘటనలు 52 జరిగాయి. ఇదే సమయంలో అమెరికా రైల్వేల్లో పట్టాలు తప్పిన ప్రమాదాలు 1,300 జరిగాయి. అమెరికా రైల్వేలు భారతీయ రైల్వే వ్యవస్థ కంటే రెండు రెట్లు ఎక్కువగా 2,60,000 ట్రాక్ కిలోమీటర్లు (టీకేఎం) ఉన్నాయి. 2,00,000 టీకేఎం ఉన్న యూరోపియన్ యూనియన్ వ్యవస్థలోనూ (ఐఆర్ కంటే 1.5 రెట్లు ఎక్కువ) 2022 ఏడాదికి 1568 ప్రమాదాలు జరిగాయి.

సహదేశాల మాదిరిగానే ఐఆర్‌లోనూ పట్టాలు తప్పిన సంఘటనలు జరిగాయి. కానీ అవి 2022-23 వ్యవధిలో స్వల్ప సంఖ్యలో 137గా ఉన్నాయి. ఏళ్ల తరబడి మూల ధన వ్యయం ఆశించిన స్థాయి కంటే తక్కువగా ఉండటం, అధికార దుర్విని యోగం, రాజకీయాలు, అవినీతి తదితరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే.. ఈ లెక్కలు ఐఆర్ అద్భుత భద్రతా పనితీరుకు నిదర్శనం. దశాబ్దాల తరబడి సాగుతున్న ఇలాంటి అనైతిక కార్యకలాపాల వల్ల ఏర్పడిన మకిలిని ఒకటి లేదా రెండు పర్యాయాల పాటు గొప్ప ప్రభుత్వాలు నడిచినంత మాత్రాన తుడిచేయలేం.

ఇతర దేశాల్లో సరకు రవాణా, ప్యాసింజర్ రైళ్ల కోసం వేర్వేరు ట్రాకులను ఉపయోగిస్తుంటే ఐఆర్ మాత్రం మిశ్రమ ట్రాఫిక్ పద్ధతిని వినియోగిస్తోంది. అంటే భారత్ లో జరిగే ఏ ప్రమాదం విషయంలోనూ రైల్వే ప్రయాణీకుల భద్రతతో ఏమాత్రం రాజీ పడట్లేదు అన్న విషయం అర్థమవుతుంది.

ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణాన్ని తక్షణమే పరిష్కరించి, పట్టాలు తప్పని రైల్వే వ్యవస్థను రూపొందించడం అత్యంత ప్రాధాన్య అంశం. ఇది మానవ జోక్యాన్ని తగ్గించి వ్యవస్థపై నమ్మకాన్ని పెంచేలా సాంకేతికపరమైన చొరవను తీసుకుంటుంది.

ప్రయాణీకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ.. భద్రతకు సంబంధించిన ప్రాజెక్టులపై 2023-24లో లక్ష కోట్ల రూపా యల కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అంతకంటే ఎక్కువ ఖర్చు చేయడానికి ప్రణాళికలు ఉన్నాయి. అంటే రైళ్లు, బ్రిడ్జిలు, ట్రాకులు, సిగ్నలింగ్ వ్యవస్థల నిర్వహణ మెరుగుపరచడంతో పాటు.. ట్రాకులకు చేరువలో రోడ్డు భద్రతను పెంచేందుకు ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవచ్చు. రైలు భద్రతకు ప్రామాణికంగా మిలియన్ ట్రైన్ కిలో మీటర్లకు అయ్యే ప్రమాదాల సంఖ్య (ఎపీఎంటీకే)ను పరిగణి స్తారు. ఇది 2000-01 నాటికి 0.65గా ఉంటే 2023-24 నాటికి 0.03 శాతానికి తగ్గింది. అత్యాధునిక ట్రాక్ నిర్వహణా యంత్రాలు, పునరుద్ధరణ యంత్రాలను ఉపయోగించి పట్టాలను మెరుగుపరచడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. పట్టాల్లో లోపాలను గుర్తించే సామర్థ్యాన్ని మెరుగుపరచడం, రైలు వెల్డింగ్ వైఫల్యాల నియంత్రణ, మానవ తప్పిదాలను తగ్గించడానికి సాంకేతికతను వినియోగించడం సహా అదనపు చర్యలు చేపడుతున్నారు.ఈ ఫలితాలను కొనసాగించడానికి, మరింత మెరుగు పరచడానికి, మరిన్ని సాంకేతిక పద్ధతులను అనుసరించడం, అనుకున్న లక్ష్యాలను సాధించే విధంగా శిక్షణను ఇవ్వడం వంటి మిశ్రమ విధానాన్ని అవలంబిస్తున్నారు.

ట్రాక్ నిర్వహణను మెరుగుపరిచే ఆధునిక ట్రాకు నిర్వహణా యంత్రాలు 2013-14లో 700 ఉంటే ఈ ఏడాది అవి 1,667కు పెరిగాయి. రైల్వే ఆస్తుల పరిరక్షణ విషయంలో మొత్తం అంతటా రైల్ గ్రైండింగ్ విధానాన్ని అమలుచేస్తున్నారు.

విధ్వంసానికి పాల్పడటం, ట్రాకులను ట్యాంపరింగ్ చేయడం, ట్రాకులపై ప్రమాదాలను కలిగించే వస్తువులను ఉంచడం లాంటి రైల్వే కార్యకలాపాలకు తీవ్రమైన ప్రమాదం కలిగించే సమస్యలను ఆపేందుకు, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించేందుకు నిరంతర ట్రాక్ పెట్రోలింగ్ చేపడుతున్నారు.

పొగమంచు అధికంగా ఉండే, వెలుతురు సరిగ్గా లేని ప్రాంతాల్లో లోకోపైలట్లు సురక్షితంగా రైలు నడిపేందుకు వీలుగా జీపీఎస్ ఆధారిత ఫాగ్ పాస్ పరికరాల వినియోగాన్ని పెంచారు. ఈ పరికరాలు 2014-15లో కేవలం 90 ఉంటే.. ప్రస్తుతం 21,742 ఉపయోగిస్తున్నారు.

పైలెట్‌ను నిరంతరం అప్రమత్తంగా ఉంచే విజిలెన్స్ కంట్రోల్ డివైజ్ (వీసీడీ)లు అన్ని లోకోమోటివ్ లలో అమర్చారు. వీటి సంఖ్య 2013-14 నాటికి 10,000 లోపు ఉంటే ఇప్పుడు అవి 16,021కి చేరుకున్నాయి. బ్రాడ్ గేజ్ మార్గాల్లో ఉన్న 6,637 స్టేషన్లలో 99శాతానికి పైగా స్టేషన్లలో ప్యానెల్ ఇంటర్ లాకింగ్, రూట్ రిలే ఇంటర్ లాకింగ్, ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ తదితర అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేశారు. వీటికి అదనంగా లోకోపైలట్లు తమ డ్రైవింగ్ నైపుణ్యాలు మెరుగుపరుచుకోవడానికి, ప్రమాదాలు ఎదురైన సమయంలో సరైన రీతిలో స్పందించేందుకు సిమ్యులేటర్ ఆధారిత శిక్షణ (క్షేత్ర అనుకరణ అనుభవం)ను అందిస్తున్నారు. అలాగే అనుభవజ్ఞులైన సిబ్బందికి అగ్నిమాపక శిక్షణ ఇస్తున్నారు. 2023-24లో మొత్తం 6 లక్షల మంది రైల్వే ఉద్యోగులు వివిధ రకాల శిక్షణ తీసుకున్నారు. .


భారతీయ రైల్వేలు ప్రయాణీకుల భద్రతకే పరిమితం కాకుండా వన్య ప్రాణులు, పశువులను కూడా పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాయి. దీనికోసం 2024-25లో ట్రాకుల వెంట 6,433 కి.మీ.ల ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆగస్టు 2024 నాటికి 1,396 కిమీ మేర ఫెన్సింగ్ పూర్తి చేశారు. ఈ మార్గాల్లో రైళ్లు పశువులను ఢీకొనే ఘటనలు తగ్గాయి.

ప్రమాదాలకు గురి కాని ఫీచర్లున్న సురక్షితమైన లింక్ హాఫ్ మన్ - బుష్ ఎల్‌హెచ్‌బీ బోగీలుగా మారుస్తున్నారు. ఈ రకమైన కోచ్‌లు ప్రమాదాలు జరిగినప్పుడు పట్టాలు తప్పే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఫలితంగా ప్రయాణీకులకు ప్రమాదాలు జరక్కుండా ఉంటుంది. గంటకు 160 కి.మీ. వేగంతో సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ ఎల్‌హెచ్‌బీ కోచులు తయారు చేశారు. వీటి తయారీ క్రమంగా పెరుగుతూ వస్తోంది. 2013-14లో 2,467 కోచ్ లు తయారుచేయగా 2023-24 నాటికి ఇవి రెట్టింపు సంఖ్యలో 4,977 కు పెరిగాయి. ఈ కార్యక్రము ప్రశంసనీయమే అయినప్పటికీ ప్రయాణాలను సురక్షితంగా మార్చేందుకు చేపట్టాల్సిన చర్యల్లో ప్రభుత్వం ఏమాత్రం అలసత్వం ప్రదర్శించకూడదు. ఇప్పటికే భారతీయ రైల్వేలు అత్యంత సురక్షిత రవాణా వ్యవస్థగా గుర్తింపు పొందాయి. భవిష్యత్తులో రైలు ప్రయాణం మరింత సురక్షితంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

## కష్టజీవుల కడలి తరంగం కామ్రేడ్ సోమ రాజన్న

# 10వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

- యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యంసిపిఐ(యు) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంతో వర్గ స్ఫూర్తితో, కష్టజీవుల పక్షాన ఎన్నో సమరశీల పోరాటాలు నిర్మించిన కష్టజీవుల కడలి తరంగంగా, పీడిత ప్రజా పక్షంగా రాజి లేని పోరాటాలు నిర్మించిన నేత కామ్రేడ్ సోమ రాజన్న 2014 డిసెంబర్ 12వ తేదీన అమరత్వం పొందారు.

2024 డిసెంబర్ 12కు 10 సంవత్సరాలు అవుతున్నది.

కామ్రేడ్ సోమ రాజన్న వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్న పేట గ్రామంలో జన్మించారు.

దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి వలస వచ్చిన తర్వాత ఆ గ్రామంలో జీవన భృతి కోసం తన కుల వృత్తి అయిన పాండ్వల కథలు చెపుతూ అనేక ప్రాంతాల్లో జీవన మజలి సాగించారు. అందులో బాగంగా గార్ల ప్రాంతంలో ఉన్నపుడు 4 వ తరగతి వరకు చదివారు.

ఈ సమయంలో నర్సంపేట ప్రాంతంలో ముఖ్యంగా తిమ్మంపేట గ్రామంలో దొరలు రెక్కాడితే డొక్కాడని పేద ప్రజలచే వెట్టిచాకిరి చేపిస్తు, శ్రమ దోపిడికి పాల్పడుతూ ప్రజలందరినీ ముప్పు తిప్పలు పెడుతున్న సమయంలో కామ్రేడ్ సోమ రాజన్న ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం లో చేరి దొరలకు, జాగీరు దారులకు వ్యతిరేకంగా పీడిత ప్రజల ప్రియతమ నేత అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి నాయకత్వంలో సమరశీల పోరాటాలు నిర్మించిన యోధుడు అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న.

కామ్రేడ్ ఓంకార్ గారి నాయకత్వంలో సాగిన రైతు కూలీ ప్రజా పోరాటాల్లో ఎక్కడ కూడా మడమ తిప్పకుండా కుడి భుజంగా నిలిచినారు కామ్రేడ్ సోమ రాజన్న.

ఈ ప్రాంతంలో కూలీల శ్రమ దోపిడికి వ్యతిరేకంగా, కూలీ రేట్లు పెంచాలని, పాలేరులకు శ్రమకు తగిన వేతనాలు ఇవ్వాలని పాలేరు సంఘం ఏర్పాటు చేసి సాధించి పెట్టారు. భూమి లేని నిరుపేదలందరిని సమీకరించి భూ పోరాటాలు నిర్మించి వేలాది ఎకరాల భూస్వాముల భూములు, ప్రభుత్వ భూములు పేద ప్రజలకు వరంగల్ జిల్లాలో సాదించిన ఘనత కామ్రేడ్ సోమ రాజన్న గారిది.

ప్రజలపై ఏలాంటి దోపిడీ పీడనలు సాగకుండా ప్రజా సంఘాల నిర్మాణం చేసి రైతు,గీత,గిరిజన, యువజన, విద్యార్థి, మహిళా పోరాటాలకు అండగా నిలిచిన చైతన్య ప్రదాత కామ్రేడ్ సోమ రాజన్న,

అవినీతి, లంచగొండి తనం, అక్రమ డిపాజిట్లు పెట్టి ప్రజలను పట్టి పీడించే ప్రజా కంఠకులకు సింహ స్వప్నం మై నిలిచి న ధీశాలి, పొరంబోకు,పంచరాయి, పోడు భూములు పేద ప్రజలకు సాదించిన గొప్ప పోరాట యోధుడు,

ఈ ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ సోమ రాజన్న పోలీసులు పాకాల చిలకల గట్టు అడవిలో నాటి నగ్జలైట్ నాయకుదు రాం నర్సయ్య ను బూటకపు ఎన్కౌంటర్ చేసినపుడు, పోలీసులపై చర్య తీసుకోవాలని విచారణ కోసం నియమించిన భార్గవ కమీషన్ ముందు సాక్షులను నిలబెట్టి పోలిసుల పై చర్య తీసుకోవడం లోను, ప్రజలను పోలీసు ఇన్ఫార్మర్లు అని ముద్ర వేసి నగ్జలైట్లు హత్యలు కావించడానికి వ్యతిరేకంగా సాగిన మానవ హక్కుల కమిషన్ ముందు నిలబడి ప్రజా గొంతై వాదించటం లోను కామ్రేడ్ సోమ రాజన్న ది రాజి లేని పాత్ర.

ఒక వైపు ప్రభుత్వ యంత్రాంగం కక్ష, మరో వైపు భూస్వాముల , పెత్తందార్ల గుండాల దాడులు, ఇంకొక వైపు నగ్జలైట్లు దాడులు ఎదుర్కొంటున్న కామ్రేడ్ సోమ రాజన్న తన ఉద్యమ సహచరులు కామ్రేడ్ పోగుల ఆగయ్య,పోలం గోపాల్ రెడ్డి,మారెల్లి కుమారస్వామి, వేల్పుల సత్యం, గటికె వీరాస్వామి, మద్రి వెంకటయ్య, చివరికి కామ్రేడ్ సోమ రాజన్న ను చంపటానికి ములుగు మండలం రామచంద్రాపురంలో కారయకర్తల మీటింగ్ లో ఉండగా దాడి చేయగా ప్రతిఘటన చేసిన మైనార్టీ నేత ములుగు ప్రాంత ప్రజా నాయకుడు కామ్రేడ్ మహ్మద్ సర్వర్ ను దారుణంగా తుపాకులతో కాల్చి చంపి ప్రతిఘటన చేసిన కార్యకర్తలపై బాంబులు వేసి రక్తపుటేర్లలో ముంచి కామ్రేడ్ రాజన్న కోసం వెతికి నాటి హంతక ముఠా విద్వంసం ను ప్రజా తిరుగు బాటు తో గుండాలు పలాయనం చిత్తగించారు.

ఈ రకంగా కామ్రేడ్ సోమ రాజన్న గారిపై భూస్వామ్య, నగ్జలైట్ గుండాలు ఐదుసార్లు హత్యా ప్రయత్నాలు కావించారు. జైలు జీవితం, తప్పుడు కేసులు, నరహంతక దాడులను ప్రతిఘటన చేస్తూ యంసిపిఐ (యు) పార్టీ ని అటు దేశం లో, ఇటు రాష్ట్రంలో పీడిత ప్రజా పక్ష పాతిగా నిలబెట్టిన సమరశీల పోరాట కెరటం కామ్రేడ్ సోమ రాజన్న.

కామ్రేడ్ సోమ రాజన్న వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా, జిల్లా పరిషత్ చైర్మన్ గా పార్టీ తరపున పోటీ చేసి ఎందరో ఉద్యమ కార్యకర్తలకు ఆశాదీపం అయ్యారు.

నాటి తెలుగుదేశం నేత యన్ టి ఆర్ -సిపిఐ, సిపిఎం పార్టీ లకు మేము సీట్లు ఇస్తున్నాం , మీకు కూడా యం యల్ ఎ, రాజ్యసభ సీటు ఇస్తామని రాజన్న లాంటి నిజాయితీ పరులు చట్ట సభల్లో ఉండాలని ప్రతిపాదనలు పంపిన కామ్రేడ్ రాజన్న బూర్జువా భూస్వామ్య పార్టీలతో ఏ లాంటి పొత్తులు, సర్దుబాటు వద్దని నిర్ద్వంద్వంగా తోసిపుచ్చి పార్టీ 1964 కార్యక్రమం,1951 ఎత్తుగడ ల పంథాలో ప్రాణాలు తృణప్రాయంగా అర్పించి కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంత నిబద్ధతకు పునః రంకితం అవుతాం తప్ప ఎలాంటి బూర్జువా జిమ్ముక్కులకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను పణంగా పెట్టబోమని కార్యక్రమం నకు కట్టుబడి ఉంటామని ఖరాఖండిగా యంసిపిఐ(యు) రాజకీయ విదానాన్ని ఎత్తి పట్టిన నేత కామ్రేడ్ రాజన్న,

మండల వ్యవస్థ ఏర్పడిన తొలినాళ్ళలో దుగ్గొండి నుండి జిల్లా పరిషత్ మెంబర్ గా పోటీ చేయాలని పార్టీ లో చర్చ వస్తె జూనియర్ నాయకత్వం ను ఎత్తి పడుదాం అని తనకు తాను వైదొలిగారు.

ఆ దుగ్గొండి నుంచి నిలిచిన యంసిపిఐ(యు) అభ్యర్థికి జిల్లాలో ఏ రాజకీయ పార్టీ కి రానంతటి మెజారిటీ వచ్చింది. ఇలా పార్లమెంటరీ భ్రమల్లో కూరుకు పోకుండా అందరికీ ఆదర్శంగా నిలిచిన చైతన్య ప్రదాత కామ్రేడ్ సోమ రాజన్న.

ఉండటానికి ఇల్లు లేదు రక్షణ అవసరాల రీత్యా, నర్సంపేట లో నాడు యం యల్ ఎ గా ఉన్న మద్ది కాయల ఓంకార్ గారి నిదుల నుంచి ఏర్పాటు చేసిన సంజయ్ నగర్ లో ఇల్లు తీసుకొని ఉండండి అని పార్టీ చెప్పిన నాకు ఎందుకు ఇంకా ఇల్లు లేని పేద ప్రజలు ఎందరో ఉన్నారు వారికి ఇవ్వండి అని తాను మాత్రం పేదరికాన్ని అనుభవించిన నాయకుడు కామ్రేడ్ సోమ రాజన్న,

ఇలా కమ్యూనిస్టు ఎలా ఉండాలో,ఎలా జీవించాలో, నిబద్ధత అంటే ఏమిటి అనేది తన సహచర ఉద్యమ నేత అయిన మృత్యుంజయుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ గారి అడుగుజాడల్లో నడియాడిన ఆదర్శమూర్తి కామ్రేడ్ సోమ రాజన్న,

రాజకీయాలు వ్యాపారమయం అయి, ఒక సారి వార్డు మెంబర్, సర్పంచ్ అయితే కోట్లు పోగు చేసుకుని జీవిస్తు తన కండ్లముందు ఉన్న ఆ లాంటి లాలూచీ జీవన విధానాన్ని తిరస్కరించి ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు, యంసిపిఐ(యు) శ్రేణులకు మార్గదర్శి అయిన కామ్రేడ్ సోమ రాజన్న 10 వ వర్ధంతి డిసెంబర్ 12 వ తేదీన జరుగుతున్న సందర్భంగా

కామ్రేడ్ సోమ రాజన్న గారికి ఘనంగా నివాళులు అర్పిస్తూ

జోహార్లు కామ్రేడ్ సోమ రాజన్న.
నడుస్తాం మీ అడుగులో అడుగై,
సాధిస్తాం మీ ఆశయాలను...



## ప్రభుత్వాలు మారితే ప్రజల మార్చాలి కానీ తెలంగాణ తల్లి విగ్రహం మారదు: సుధీర్ రెడ్డి

**వెలుతురు, ఎల్ బి నగర్ ప్రతినిధి, డిసెంబర్ 10:**
ప్రభుత్వాలు మారితే ప్రజల తలరాతలు మార్చాలని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లిని మార్చిందని ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. చైతన్యపూరి డివిజన్ పరిధిలోని ప్రబాత్ నగర్ కాలనీలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహనికి జరిపిన పాలాభిషేకం కార్యక్రమంలో ఎంఎల్ ఏ సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమకాలంలో రూపొందించిన తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చడం జరిగిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అస్తిత్వం మీద దాడి చేస్తూ చరిత్ర ఆనవాళ్లు నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని సుధీర్ రెడ్డి ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చైతన్యపూరి డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యూత్ అధ్యక్షులురవిముదిరాజ్,త్రివేది, పవన్,జయశ్రీ,గట్టుశ్రీను, రమణారెడ్డి, జలంధర్, నిరంజన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఉప కులాల వర్గీకరణపై విచారణ

**- బహిరంగ విచారణ నిర్వహించిన**

**హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్**

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 10:**
పూర్వ రంగారెడ్డి జిల్లాలోని షెడ్యూల్ కులాల విచారణ కమీషన్ మంగళ వారం నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉప కులాల వర్గీకరణ అధ్యయనంకు బహిరంగ విచారణను రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి డాక్టర్ షమీమ్ అక్తర్. జిల్లా అడిషనల్




కలెక్టర్ ప్రతిమా సింగ్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని 59 ఉప కులాలకు చెందిన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ వారు మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ప్రభుత్వం నివేదిస్తామని షమీమ్ అక్తర్. ప్రతిమా సింగ్ లు తెలిపారు. కాగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉప కులాలకు సంబంధించి భారీగానే దరఖాస్తులు విచారణ కమీషన్ అధికారులకు వచ్చాయి,

## కుంట్లూర్‌లో జరిగిన సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 10:**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కుంట్లూరు గ్రామ సిపిఐ శాఖ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళ వారం నాడు నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి లు మాట్లాడుతూ మండలంలో సిపిఐ పార్టీ సభ్యత్వాలను భారీగా నమోదు చేయించాలని కోరారు. పార్టీకి మండలంలో ఉన్న ఆదరణను గుర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటుగా పార్టీ సభ్యత్వాలను చేయించాలన్నారు. ఈ






కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ అజ్మీరా హరి సింగ్ నాయక్, కుంట్లూరు శాఖ కార్యదర్శి బిక్షం నాయక్, లింగస్వామి, దేవరాజ్, సరి లాల్ నాయక్, మధు, శంకర్ నాయక్, నీలా,తదితరులు పాల్గొన్నారు.




**రాజేంద్రనగర్ వెలుతురు డిసెంబర్ 10: రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ అన్న కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బొక్క బాల్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.**





## కుంట్లూర్ పెద్ద చెరువు వద్ద హైడ్రా అధికారుల పరిశీలన

- **కుంట్లూరు గ్రామస్తుల ఫిర్యాదుపై చెరువు వద్ద సర్వే**
- **కబ్జాదారుల్లో మొదలైన గుబ్బులు**
- **అప్పుడే రాజకీయ నాయకుల పైరవీలు మొదలు**

**వెలుతురు, హయత్ నగర్, డిసెంబర్ 10:**
అబ్దుల్లా పూర్ మెట్ మండలం కుంట్లూర్ గ్రామ పరిధి పెద్ద చెరువు కబ్జా కు గురైనట్లుగా హైడ్రా అధికారులకు గ్రామస్థులు ఫిర్యాదు చేయడంతో మంగళ వారం నాడు హైడ్రా అధికారులు పెద్ద చెరువు ప్రాంతాన్ని పరిశీలించారు, పెద్ద చెరువు కబ్జా కు గురైనట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు చెరువు ప్రాంతాన్ని సర్వే చేయించేందుకు చర్యలు చేపట్టి సర్వే పనులను ప్రారంభించారు. చెరువు ఎంత మేర ఆక్రమణకు గురైంది అనే విషయాన్ని సర్వే పూర్తి అయిన అనంతరం అధికారులు ప్రకటించనున్నారు. కాగా చెరువు భూమిపరిధిలో కబ్జా చేసిన వరిలో అప్పుడే గుబ్బులు మొదలైనట్లుగా తెలుస్తోంది. అంతే కాకుండా రాజకీయ కోణంలో సైతం కబ్జా చేసిన వారు తమకు అనుకూలంగా వెసులుబాటు చేసుకొనేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీలో సర్వే సర్వే నెంబర్ 185 కుంట్లూరు రెవిన్యూ పెద్ద చెరువు సుమారు 95 ఎకరాలు ఉండేది , పెద్ద చెరువు ఎఫ్టీఎల్ బాఫర్ జోన్ చెరువు శిఖాన్ని ఆక్రమించి పెద్ద రోడ్ ను కిలోమీటర్ వేసుకున్న పెద్ద అంబరపేట మున్సిపల్ కు చెందిన ప్రజాప్రతినిధులు, వారి అనుచరులు దీంతో స్థానిక సిపిఐ పార్టీ తో పాటు

కుంట్లూరు గ్రామ ప్రజలు ఇతరులు కలిసి హైడ్రా కు ఇచ్చిన పిర్యాదు మేరకు మంగళ వారం నాడు కబ్జా కు గురైన పెద్ద చెరువులో సర్వే ను నిర్వహించారు, కబ్జాకు గురైన చెరువు భూమి పై ఎలాంటి రాజకీయ వత్తుడులకు లోనుకాకుంటా కుంట్లూరు పెద్ద చెరువు ను కాపడాలని సిపిఐ నాయకులు డిమాండు చేశారు, ఈ సందర్భంగా అక్రమణకు గురైన చెరువును పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి,


ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మిరా హరిసింగ్ నాయక్ ,సైదులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేపీహెచ్.బి కాలనీలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై జిహెచ్ఎంసి కొరడా..

**ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు తొలగింపు...**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 10 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కె.పీ.హెచ్.బి. కాలనీ డివిజన్ లోని పలు ప్రాంతాలలో ఫుట్ పాత్ ల ఆక్రమణలపై జిహెచ్ఎంసి కొరడా ఝులీపించింది. ఫుట్ పాత్ లను ఆక్రమించు కొన్న షాపులను కూకట్ పల్లి జిహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి నెక్సస్ మాల్ వరకు మంగళవారం తొలగింపు చేపట్టారు. అలాగే టెంపుల్ బస్ స్టాప్ నుండి బ్రాండ్ ఫ్యాక్టరీ వరకు ఫుట్ పాత్‌లపై ఉన్న షాపులను జిహెచ్ఎంసి సిబ్బంది తొలగించారు.

రోడ్లను ఆక్రమించుకొని చిరు వ్యాపారాలు చేస్తున్న వ్యాపారులపై ఒక్కసారిగా జిహెచ్ఎంసి సిబ్బంది కూల్చివేతలకు ఉపక్రమించడంతో స్థానికుల నుండి వ్యతిరేకత ఎదురైంది. షాప్ లో ఉన్న సామాన్లను వెంటనే తొలగించాలని అధికారులు పదేపదే సూచనలు చేసిన వ్యాపారులు వినకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో జిహెచ్ఎంసి సిబ్బంది నిర్వాహకులు ఉండగానే షాపులను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల వ్యాపారులు కూల్చివేతలు చేపడుతున్న సిబ్బందికి ఎదురు తిరిగారు. ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా ఒక్కసారిగా వచ్చి షాపులను తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంట్లో ఉండగానే కనీస సమయం ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేతలు చేపడుతున్నారని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం సామాన్లు తీసుకునే సమయం




ఇవ్వని కారణంగా ఎంతో నష్టపోయామని జిహెచ్ఎంసి అధికారుల పనితీరుపై మండిపడ్డారు. అహంకార ధోరణితోనే అధికారులు మా ఆస్తులను నష్టం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.

**ఇంట్లో మహిళలను దూషించడం పద్ధతి కాదు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

షాప్‌లు కూల్చిన సందర్భంలో ఒక మహిళ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సతీమణినీ కూడా దూషించడం పద్ధతి కాదని అలాంటి మాటలను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని ఎవరైనా సరే రాజకీయంగా విమర్శలు చేయడం తప్పులేదు...కానీ రాజకీయాల్లో కి ఇంట్లో మహిళలను... పిల్లల ను తీసుకు వచ్చి దూషించిన ఎడల అది మంచి పద్ధతి కాదని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రజల పక్షాన మాత్రమే పోరాడి వారికి అండగా ఉండాలని..ఇటువంటి మాటలు మాట్లాడే వారిని కూడా దయచేసి ప్రోత్సహించవద్దని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు.

## తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతో తెలంగాణ చరిత్ర, అస్తిత్వంపై సీఎం రేవంత్ రెడ్డి దాడి

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు**

**కూకట్‌పల్లి, డిసెంబర్ 10 వెలుతురు:**
తెలంగాణ తల్లి విగ్రహం మార్పు పేరుతో తెలంగాణ చరిత్ర, అస్తిత్వం పై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు అన్నారు.

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం మార్చినందుకు నిరసనగా మంగళవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం గోవింద్ హోటల్ చౌరస్తా, ఎల్లమ్మ బండ రోడ్డులోని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పంచామృతాభిషేకం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ తల్లినీ చూడగానే చేతులెత్తి దండం పెట్టే విధంగా ఉండాలి కానీ ఒక పేదరాలిగా చూపించడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకుచిత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు.

తెలంగాణ ఉద్యమకారులు, సాహితీవేత్తలు, రచయితలు అందరూ వారి ఊహల్లో, కవిత్వాల్లో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా చిత్రించిన రూపం ఉద్యమంలో నుంచి పుట్టిన రూపం తెలంగాణ తల్లి నెత్తిన ఉన్న కిరీటంలోని వజ్రం ఈ గడ్డమీద పుట్టిందని మన సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నమైన ఆడపడుచుల ఆత్మగౌరవానికి చిహ్నమైన బతుకమ్మ, చేనేత వస్త్రాలకు నిలయమైన తెలంగాణ గడ్డకు చిహ్నమైన తెలంగాణ తల్లి పట్టుచీరను తొలగించడం తెలంగాణ సంస్కృతి పైన దాడి చేయడం అన్నారు. కెసిఆర్ సీఎం అయిన మొదటి రోజే కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని, నేడు సెక్రటేరియట్లో




పెట్టిన కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని సకల మర్యాదలతో గాంధీభవన్ కు పంపించడం ఖాయమన్నారు. మహిళలకు ఇచ్చిన గ్యారంటీలు పూర్తి చేయకుండా వారిని మోసం చేయడం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోగా నెరవేర్చమని అడిగినందుకు మహిళలపై దాడులు చేయడం సబబు కాదని అన్నారు. ఆశా వర్కర్లను మగ పోలీస్ వాళ్లతోటి కొట్టించడం మహిళలకు గౌరవం ఇవ్వకుండా కౌరవ పాలన సాగిస్తున్నారని రేవంత్ రెడ్డి మీ పద్ధతి మార్చుకోకపోతే త్వరలోనే మహిళలు అందరూ ఏకమై మరో ఉద్యమానికి దారితీస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో నిమ్మల సంతోష్ రావు, మాచర్ల భద్రయ్య, గొట్టిముట్ల పెద్ద భాస్కరరావు, ఎర్రవెల్లి సతీష్ రావు, రాములు గౌడ్, ఆంజనేయులు, జగదీష్ గౌడ్, యశ్వంత్, వాసు, రవీందర్రావు, బాబు,కొండల్ రావు, శేఖర్, రామారావు,ప్రవీణ్, కిరణ్, రాములు, రవి,రమణారెడ్డి, శ్రీనివాస్,రవి, వెంకట్ రెడ్డి, కృష్ణ, కరుణాకర్, రామ్మూర్తి, రాజు, ప్రభాకర్, చానప్పా, రాజు, కుమార్ యాదవ్, శ్రీధర్, సురభి రమేష్ రావు, సాయి గౌడ్, బలస్వామి, చంద్రశేఖర్ గౌడ్, అనిల్, వెంకటేష్, రమేష్ రావు, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ విజేతలకు బహుమతులు

**మేడిపల్లి, వెలుతురు:**
సీఎం కప్ 2024 క్రీడోత్సవాల్లో భాగంగా పీర్జాదిగూడ నగరపాలక సంస్థలోని ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను మేయర్ అమర్ సింగ్ హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ మేరకు నిర్వహించిన క్రీడల్లో విజేతలకు మేయర్ అమర్ సింగ్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నిపడానికి పాఠశాల యాజమాన్యాలు కృషి చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుభాష్ నాయక్, సీనియర్ నాయకులు యాసారం మహేష్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, క్రీడాకారులు మున్సిపల్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.









# తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తే ఊరుకోం : బిఆర్ఎస్ నాయకులు

**తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై సర్వత్రా నిరసనలు**

**నాడు రజాకారుల దురాగతం - నేడు రేవంత్ దాష్టికం**

**బతుకమ్మ ఉంటే కాంగ్రెస్కు అభ్యంతరం ఏంటి?**

**తెలంగాణ తల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చే ప్రయత్నం**

**బి ఆర్ ఎస్ అధినేతలను తిడుతూ**

**పాలన పక్కదారికి ప్రయత్నం**

**బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఉద్యమ సింహాలు**

**రెచ్చగొడితే గాజులు వేసుకోరు**

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:** తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి సెక్రటేరియట్ లో నూతన విగ్రహ ఆవిష్కరణకు నిరసనగా భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మంగళవారం మండల కేంద్రమైన కొల్చారం పరిధిలోని చిన్న ఘనపూర్ గ్రామంలో తెలంగాణ తల్లి విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను తొలగించి తెలంగాణ అస్తిత్వం మీద దెబ్బ కొట్టిందన్నారు. నేడు తెలంగాణ తల్లి విగ్రహాన్ని పరిశీలిస్తే హస్తం గుర్తు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ తల్లిగా మార్చే ప్రయత్నం చేసినట్లు తోస్తుందన్నారు. నాడు రజాకార్లు తెలంగాణ ఆడపడుచులచే నగ్నంగా బతుకమ్మ ఆడిస్తే, నేడు రేవంత్ రెడ్డి ఆ బతుకమ్మ నే లేకుండా మాయం చేసిండు అన్నారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ ఉంటే రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చిన నష్టం ఏంటని ప్రశ్నించారు. ఆరు బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి హామీల అమలకు ప్రయత్నం మానేసి తెలంగాణ రాష్ట్రం పేరు మార్పు, వంటి చర్యలతో యావత్ తెలంగాణ సమాజాన్ని అవమాన పరుస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువ కావాలంటే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజా సంక్షేమ పనులు చేయాలని, అంతే తప్ప రూపురేఖలు, పేర్లు మారుస్తూ కూర్చుంటే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధఃపాతాళానికి తొక్కుతారన్నారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేతకాక ప్రశ్నించిన గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చీటికిమాటికి కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లను తిడుతూ పాలలను పక్కదారి పట్టిస్తున్నారు. తెలంగాణ సాధనలో భారత రాష్ట్ర సమితి పార్టీ కృషిని, కెసిఆర్ త్యాగాన్ని, తెలంగాణ సమాజంపై భారత రాష్ట్ర సమితి పార్టీ వేసిన చెరగని ముద్రను చెరిపి వేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని నక్క జిత్తులు వేసినా బి ఆర్ ఎస్ అస్తిత్వాన్ని చెరిపి వేయలేరన్నారు.

రేవంతు బి ఆర్ ఎస్ నాయకులను తిడుతూ, అక్రమ అరెస్టులు దాడులు చేయిస్తుంటే బిఆర్ఎస్ కార్యకర్తలు గాజులు తొడుకోలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు సంతోష్ రావు, మాజీ జెడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్, ఎంపీపీ మంజుల కాశీనాథ్, నరేందర్ రెడ్డి, బాగా రెడ్డి, అరగే రమేష్, కరెంటు రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్ కుమార్, వేమారెడ్డి, చంటయ్య, సురేష్ గౌడ్, మల్లారెడ్డి, చెన్నయ్య, ఆరె రవీందర్, నాగయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్‌లో గెలుపొందిన యువ నాయకులకు ఘన సన్మానం

**జహీరాబాద్, వెలుతురు, డిసెంబర్ 10:** యువజన కాంగ్రెస్ విభాగంలో సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో పిచేర్యాగడి గ్రామానికి చెందిన యువ నాయకులు మండల ఉపాధ్యక్షులుగా ఎండి.అమాన్, వాగుల అవినాష్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు పిచేర్యాగడి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. గత రెండు నెలల క్రితం ఆన్లైన్ విధానంలో యువజన కాంగ్రెస్ ఎన్నికలు జరిగాయి. యువజన కాంగ్రెస్ లో గెలుపొందడంతో యువజన కాంగ్రెస్ నాయకులు బాణసంచాలు పేలుస్తూ మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా గెలుపొందిన ఎండి.అమాన్, వాగుల అవినాష్ లు మాట్లాడుతూ..మా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు తన వంతు కృషి చేస్తామని రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని పార్టీకి కట్టుబడి పని చేస్తామని అన్నారు. ఇప్పుడు జరగబోయే లోకల్



బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిచేర్యాగడి మాజీ సర్పంచ్, పార్టీ గ్రామ అధ్యక్షులు జి.విర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రాథోడ్ వినోద్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 17న ఉపాధ్యాయుల ధర్మాగ్రహా దీక్ష

**పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు డీఏలు, పిఆర్సి కమిటీ ప్రకటన వెంటనే చేయాలి...**

**ధర్మాగ్రహా దీక్షను విజయవంతం చేయాలి...**

**తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తాత్రి పిలుపు**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** పెండింగ్లో ఉన్నటువంటి నాలుగు డీఏలు పిఆర్సి కమిటీ ప్రకటన చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి అన్ని రకాల బిల్లులను చెల్లించాలని తెలంగాణ ప్రాంతం ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నాలుగు దశల ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే ధర్మాగ్రహా దీక్షను విజయవంతం చేయాలని జిల్లాలోని ఉపాధ్యాయులకు తపస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దత్తాత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎం ఆర్ సి వద్ద ధర్మగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ తర్వాత వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నాలుగు డిఏ లో




పెండింగ్లో ఉంచడం ఉద్యోగుల యొక్క జమ చేసుకున్న డబ్బులు జిపిఎఫ్, టీ ఎస్ జిఎల్ఐ లోన్ కోసం అప్లై చేసుకునే డబ్బులు కూడా విడుదల చేయకపోవడం తగదని అన్నారు.

సమావేశంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బస్వరాజ్, రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా బాధ్యులు గోపాల్, డివిజన్ అధ్యక్షులు తుక్కప్ప, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ పాల్, విజయ్ కుమార్, చంద్రశేఖర్, కృష్ణ మోహన్, మల్లయ్య స్వామి, మల్లేష్, ఓంకార్, స్వామి, రమేష్, సురేష్, నరేష్, శ్రీరామ్, నాగరాజ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**తెలంగాణ తల్లిని కాదని సవితి తల్లి విగ్రహాని ప్రతిష్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**జహీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకుల విమర్శలు**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటీఆర్, మాజీ మంత్రి వర్యులు హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే కొణింటి మాణిక్ రావు పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహానికి స్థానిక బిఆర్ఎస్ నాయకులు పాలభిషేకం చేశారు.
ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నిన్న సచివాలయంలో ప్రతిష్టించిన విగ్రహం తెలంగాణ తల్లీ కాదని సవతి తల్లి అని తెలిపారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలి అనుకున్నవారు వారి ఆనవాళ్లు లేకుండా పోయారని ఈ సందర్బంగా వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, ఎస్సీ సెల్ నియోజక



వర్గ అధ్యక్షులు బండి మోహన్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్పా, ఎస్టీ సెల్ మండల పార్టీ అధ్యక్షులు హీరూ రాథోడ్, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, పట్టణ వార్డ్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లపై చిరాగ్‌పల్లి పోలీసుల పంజా

**10 మంది అరెస్టు, 10 సెల్ ఫోన్లు, మూడు కార్లు స్వాధీనం...**

**జహీరాబాద్ టౌన్ సీఐ శివ లింగం వెల్లడి...**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** సంగారెడ్డి జిల్లా చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గోవింద్ పూర్ గ్రామ శివారులోని రాతి సమయంలో పేకాట ఆడుతున్న 10 మంది పేకాట రాయుళ్లపై జహీరాబాద్ టౌన్ సి.ఐ. శివలింగం, చిరాగ్ పల్లి యస్ ఐ రాజేందర్ రెడ్డి వారి సిబ్బంది తో దాడులు నిర్వహించి వారి వద్ద నుండి 1 లక్ష 42 వేల రూపాయలు నగదు, 10 సెల్ ఫోన్లు, మూడు కార్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చిరాగ్ పల్లి, ఎస్ ఐ రాజేందర్ రెడ్డి తెలిపారు.

గ్రామాలలో ఎవరైనా పేకాట, జూదం, మట్కా మరియు ఇతర



చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై కఠినమైన తీసుకోబడునని ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణ సీఐ శివలింగం హెచ్చరించారు.



# శ్రీ సిద్ధి వినాయక ప్రాపర్టీస్ అండ్ డవలపర్స్ బిజినెస్ మీటింగ్..

**ముఖ్య అతిథిగా మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్..**

**మేడిపల్లి, వెలుతురు:** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచర్ల లో గల తులిప్ గ్రాండ్స్ హొటల్‌లో శ్రీ సిద్ధివినాయక ప్రాపర్టీస్ అండ్ డవలపర్స్ వారి మార్కెటింగ్ టీమ్ కు బిజినెస్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్ ప్రదీప్ పాల్గొని అసోసియేషన్స్‌కు మార్కెటింగ్ మెలుకువలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీ సిద్ధి వినాయక డవలపర్స్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా సిటీ చుట్టూ అన్ని హైవేలలో వెంచర్లలో ప్లాట్స్ తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్స్ జి.బలరాం రెడ్డి, డి.శరత్ బాబు, మార్కెటింగ్ చీఫ్ తానియా, మార్కెటింగ్ ప్రెసిడెంట్ జైపాల్ నాయక్, మార్కెటింగ్ డైరెక్టర్స్, టీమ్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**వెలుతురు, హైదరాబాద్, డిసెంబర్10:** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి మంగళ వారం నాడు స్థానిక ఎమ్మెల్యే




పీఏసీ ఛైర్మన్ రేకెపూడి గాంధీ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం మెనూ ను పరిశీలించి, విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంను వడ్డించిన పీఏసీ చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ, ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లికి పాలు, పంచామృతాలతో అభిషేకం చేయండి

**- కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**

**కూకట్‌పల్లి డిసెంబర్ 10 వెలుతురు:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో బుధవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలను చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తెలంగాణ బతుకమ్మని ఆదరించి రాష్ట్రంలో పది సంవత్సరాలుగా కొలుచుకుంటున్న తెలంగాణ తల్లిని విగ్రహాన్ని తీసివేసి బతుకమ్మ లేని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్న ప్రభుత్వానికి నిరసనగా బుధవారం ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రతి డివిజన్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు పూలమాలలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు.



# పంట నష్టం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి....

**వ్యవసాయ పొలం యజమాని సాలె అంజయ్య పోలీసులకు ఫిర్యాదు...**

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:** తన వ్యవసాయ పొలం వద్ద డ్రిప్పు పరికరాలతో పాటు కంది పంటను నష్టం చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలని సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం మనియార్ పల్లి



గ్రామానికి చెందిన సాలె అంజయ్య జహీరాబాద్ సిఐకు ఫిర్యాదు చేశారు. 15 సంవత్సరాల క్రితం భూమిని కొన్నానని అప్పటి నుంచి వ్యవసాయం చేస్తున్నానని ఫిర్యాదులో పేర్కొన్నారు. డ్రిప్పు పరికరాలు కంది పంటను నష్టం చేయడంతో పాటు తన పొలం చుట్టూ కడీలు పాతి కబ్జా చేసేందుకు యత్నించారన్నారు. ఇలాంటి నష్టం చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.





## నరేష్ గౌడ్‌కి శుభాకాంక్షలు తెలిపిన తన్వీర్

**జహీరాబాద్ వెలుతురు డిసెంబర్ 10:**
యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నరేష్ గౌడ్ వారు వారి బృందంతో కలిసి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్వీర్‌ని జహీరాబాద్ పట్టణములోని వారి నివాసంలో మంగళవారం రోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టిజిఐడిసి మాజీ చైర్మన్ మహమ్మద్ తన్విర్ సంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన నరేష్ గౌడ్ ను మరియు వారి బృందానికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ మహమ్మద్ కుతుబుద్దీన్, తాజోద్దీన్ తదితరులు ఉన్నారు.



## మద్యం సేవించి వాహనాలు
# నడిపితే చర్యలు: ఏఎస్సై వాణి

**కొల్చారం, వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:**
మండలపరిధిలోని పోతం శెట్టి పల్లి ఎక్స్ రోడ్ వద్ద మంగళవారం నాడు ఏ ఎస్సై వాణి ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు. గంజాయి, గుట్కా మాదకద్రవ్యాలు నిషేధంలో ఉన్నాయని, ఎవరైనా అక్రమ రవాణా చేసినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నూతన వ్యక్తులను ప్రశ్నిస్తూ వివరాలపై ఆరా తీశారు. వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.





ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్లను ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపరాదని సూచించారు. కార్యక్రమంలో,పిసి లు శంకర్ రావు, ప్రభాకర్, యాదమ్మ , సిబ్బంది ఉన్నారు.

## రామన్నపేట పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా వెలసిన
# బెల్టు షాపులను నియంత్రించాలి

**- సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు డిమాండ్**

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:** రామన్నపేట పట్టణ కేంద్రంలో విచ్చలవిడిగా వెలసిన బెల్టు దుకాణాలను బందు చేయించి ప్రజా ఆరోగ్యాన్ని కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమంతు డిమాండ్ చేశారు. సిపిఎం




రామన్నపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎక్సైజ్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి, అనంతరం మాట్లాడుతూ రామన్నపేట కేంద్రంలో వీధివీధికి బెల్టు షాపులు వెలసి అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వాడవాడనా బెల్టు షాపులు వెలియడంతో నిత్యం ఎలాంటి సమయంలో అయినా మద్యం లభిస్తుండటంతో యువత మద్యానికి బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్థానిక మద్యం దుకాణాలు, బెల్టు దుకాణాదారులు కుమ్మక్కైనా ఎక్సయిజ్ శాఖ వారు పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా నడుపుతున్న బెల్టు దుకానాలపై చర్య తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటి సభ్యులు బావండ్లపల్లి బాలరాజు, గొరిగే సోములు,పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, అప్పం సంతోష్, బావండ్లపల్లి సత్యం, రాసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 13న గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి


**- సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు**

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:**
రామన్నపేట గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారంకై గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయు)ఆధ్వర్యంలో ఈ నెల 13న ఇందిరా పార్క్ లో నిర్వహించే బహిరంగ సభకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు.గ్రామపంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కార్మికుల ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానం




రద్దు చేయాలని, కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రతేక స్టేటస్ కల్పించి రెండో పిఆర్సి అమలు కార్మికులను పరిగణలోకి తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కల్పించాలని సమయ కాలంలో ఇచ్చిన హామీలను, అమలు చేయాలని అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పంచాయతీ కార్మికులకు స్పష్టమైన హామీ ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు గాదె ఎల్లయ్య, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం
# తెలంగాణను అవమానించడమే




**ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, రైతు బీమా వెంటనే అమలు చేయాలి**

**- కౌడిపల్లి ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు.**

**కొల్చారం, వెల్తురు న్యూస్ డిసెంబర్ 10:**
తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీసిందని, తెలంగాణ తల్లి తెలంగాణ ప్రజలకు దూరమయ్యేలా రూపురేఖలు మార్చిందని తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ తుక్కాపూర్ ఆంజనేయులు అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహం నుండి బతుకమ్మను వేరు చేయడం, కాంగ్రెస్ పార్టీ గుర్తును జ్ఞప్తికి తెచ్చేలా అభయ హస్తం చూపేలా విగ్రహాన్ని రూపొందించడం సరికాదన్నారు. వెంటనే తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పి యధావిధిగా తెలంగాణ తల్లి విగ్రహం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. బూటకపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలం చెందిందన్నారు. రైతు భరోసా నిధులు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని, రైతు భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు ప్రతినెలా రూ .2500 రూపాయలు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. 100% రుణమాఫీ అమలు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రుణమాఫీ అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందన్నారు. వెంటనే 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, రైతు భీమా అమలు చేయడంతో పాటు మిగిలిన అన్ని ఆరు గ్యారంటీలు అమలు చేయాలని లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పోరాడు తుందని అన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసిన బిఆర్ఎస్ నాయకులు

**నారాయణపురం మండలం వెలుతురు డిసెంబర్ 10:**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తరువాత గత స్మృతులను కనుమరుగు చేసే కుట్రలకు పునుకున్నది. టి.జీ నీ టి.స్ మా మార్చారు.అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో భాగంగా రూపుదిద్దుకున్న తెలంగాణ తల్లి ఉగ్రహాన్ని రేవంత్ ప్రభుత్వం మార్పులు చేసి అధికారికంగా తెలంగాణ సెక్రటేరియట్ లో ఆవిష్కరించారు.

బి.ఆర్.ఎస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహ మార్పును వ్యతిరేకిస్తూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ పిలుపుమేరకు మునుగోడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో నారాయణపూర్ మండల కేంద్రంతోపాటు సర్వేల్ ,పుట్టపాక గ్రామాలలో తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రతిష్టించిన తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలవేసి మన తల్లి పట్ల ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ మార్పులపై నిరంకుశ వైఖరిని ఖండించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో నరి నరసింహ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, నారాయణపూర్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు బిక్షం ,తెలంగాణ బిక్షం ప్రధాన కార్యదర్శి ఎడ్ల సత్తయ్య, మాజీ సర్పంచులు కట్టెల బిక్షపతి, మైల యాదవ రెడ్డి, సీనియర్ నాయకులు మన్నె ఇంద్రసేనారెడ్డి, పల్లె పుష్పాలు రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల జంగయ్య, జింకల కిరణ్, జనగాం తిరుమలేష్, గంగాదేవి సత్తయ్య, చెరుకుపల్లి బీరయ్య, బోడరాజు కత్తుల గాలయ్య, సోమన బోయిన చందు యాదవ్ ,రాసాల వెంకటేష్, సిరిపంగి గాలయ్య, కొంపెల్లి నరసింహ, వర్ధము నాగార్జున, చిలువేరు ముత్యాలు, శంకర్, చింతకింది ఉష, మొగుదాల రమేష్, కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కినప్పుడే
# పండుగ సాయిన్నకు మనం ఇచ్చే అసలైన నివాళి...

**- జాజుల లింగంగౌడ్**

**మిర్యాలగూడ వెలుతురు డిసెంబర్ 10:**
బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కిన్నప్పుడే పండుగ సాయన్నకు మనం ఇచ్చే అసలైన నివాళి అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.పేద వర్గాల బంధువు పండుగ సాయన్న 134వ వర్ధంతి సందర్భంగా బీసీ కార్యాలయంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులుర్పించారు.

అనంతరం లింగంగౌడ్ మాట్లాడుతూ ఆనాటి నిజాం నిరంకుశ పాలకులు ప్రజలను పెట్టి చాకిరి పేరుతో హింసిస్తూ,అక్రమ పన్నులు వసూలు చేస్తు, ప్రజల ధన,మాన,ప్రాణాలు దోచు కుంటున్న తరుణంలో ఆ నిజాం నవాబ్ అధికారులను ప్రశ్నిస్తూ వారికి సవాళ్ళుగా మారి వారిని ఎదురించి బహుజన రాజ్య స్థాపనకు ఎంతో ప్రయత్నం చేశారని దాన్ని ఓర్వలేని కొంతమంది ఆధిపత్య శక్తులైన దేశ్ ముఖ్ లు జాగిర్దారులు భూస్వాములు కరణం పటేళ్లు ఆనాటి నిజాం ప్రభుత్వం చేత పండగ సాయన్నను చంపించారని ఆయన బడుగు బలహీన వర్గాల వారికి చేసిన సహాయం ఏనాటికి మరిచిపోరని అన్నారు.ఆయన స్పూర్తితో బడుగు బలహీన వర్గాల వారు ఐక్యమై రాజ్యాధికారం స్థాపించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మహేష్ గౌడ్ ఎర్రబెల్లి దుర్గయ్య ఊరి బండి శ్రీనివాస్ యాదవ్ దొనేటి శేఖర్ సత్య ప్రకాష్ నాయుడు శరత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఉద్యమకారులకు
# 250 గజాల స్థలం ఇవ్వాలి

**సూర్యాపేట అభివృద్ధికి నిధులు కేటాయించాలి.**

**విద్య వైద్యం ప్రజలకు అందుబాటులోకి తేవాలి.**

**సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్.**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 10:** నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపురేఖలు మారుస్తూ నిర్ణయం తీసుకోవడం సరికాదని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ సామాజిక ఉద్యమకారులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద మంగళవారం రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేసి పూలమాల వేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆరాధ్య దైవంగా భావించే తెలంగాణ తల్లి విగ్రహ స్వరూపాన్ని మార్చడం ఉద్యమకారులకు ఎంతో బాధగా ఉందన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు పెన్షన్ మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారికి నడుమ ఉన్న సూర్యాపేట అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని కోరారు. సూర్యాపేటలో ఐటి హబ్ ,ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని పేర్కొన్నారు. విద్య వైద్యానికి ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ప్రజలకు చేరువలో ఉంచాలని అన్నారు. ఆయన వెంట పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ గౌడ్, అయితే గాని మల్లయ్య గౌడ్ ఆకుల మారయ్య గౌడ్ ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షులు బానోత్ జానీ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి వెంకన్న, రఫీ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ స్థితిగతులను అధ్యయనం చేసిన వ్యవసాయ విద్యార్థులు

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 10:**
గ్రామీణ కృషి అను భవ కార్యక్రమంలో భాగంగా లయోలా అకాడమీ సికింద్రాబాద్ కి చెందిన బిఎస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ(పిఆర్ఎ) ద్వారా అధ్యయనం చేసినట్లు కెవికె గడ్డిపల్లి ప్రోగ్రామ్ అసిస్టెంట్,రావే ఇన్చార్జి ఆకుల నరేష్ తెలిపారు.మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కుసుమవారి గూడెంలో మంగళవారం నిర్వహించిన గ్రామీణ అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. వ్యవసాయ విద్యార్థులు గ్రామ పటం ద్వారా గ్రామంలోని మౌలిక సదుపాయాలు,సాగు భూమి విస్తీర్ణం,నీటి పారుదల,నేల రకాలు, వ్యవసాయ రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి ఈ సదస్సులో వివరించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు గ్రామంలో రైతులు ఎక్కువగా వరి పంటనే పండిస్తున్నారని, ఒకే పంట పండించడం వలన చీడపీడలు ఎక్కువ అవుతున్నాయని రైతులకు తెలిపారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్నటు వంటి కార్యక్ర మాల గురించి నరేష్ వివరించారు.రైతులు సరైన అవగాహన లేక రసాయన ఎరువులు వాడుతున్నారని తెలిపారు. సమగ్ర ఎరువుల యాజమాన్యం,ఇతర పంట సాగు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త గంగా లింగారెడ్డి, రైతులు జిన్న చంద్రారెడ్డి, ఇరగదిండ్ల సైదులు, వెన్న మధుసూదన్ రెడ్డి,జూలకంటి నాగేందర్ రెడ్డి,కుర్రి నాగయ్య,కుర్రి శేఖర్, పోతురాజు సాగర్,జిన్న ప్రభాకర్ రెడ్డి,వల్లపట్ల నాగయ్య, వల్లపట్ల ఉపేందర్,ఇరగదిండ్ల యాదగిరి తదితర పాల్గొన్నారు.





### శ్రీ మల్లికార్జున గొర్రెల మేకల పెంపకం
## దారుల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షునిగా ఆవుల క్రాంతి కుమార్ యాదవ్, ఉపాధ్యక్షునిగా కడారి నాగరాజ్ యాదవ్**

**కార్యదర్శిగా చల్ల పద్మ ఆనంద్ యాదవ్ గా ఎన్నిక**

**రామన్నపేట వెలుతురు న్యూస్ డిసెంబర్ 10:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామంలో శ్రీ మల్లికార్జున గొర్రెల మేకల పెంపకం దారుల నూతన కమిటీ ఎన్నిక యాదవ సంఘం ఆధ్వర్యంలో సంఘం భవనంలో ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షునిగా ఆవుల క్రాంతి కుమార్ యాదవ్. కార్యదర్శిగా చల్ల పద్మ ఆనంద్ యాదవ్. ఉపాధ్యక్షునిగా కడారి నాగరాజు యాదవ్, నూతన డైరెక్టర్లుగా ఆవుల శ్రీధర్ యాదవ్, చల్ల యాదయ్య యాదవ్, జెట్టి శివప్రసాద్ యాదవ్, కడారి స్వామి యాదవ్ లను యాదవ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తమ ఎన్నికకు సహకరించిన సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపినారు. రానున్న రోజుల్లో సంఘం యొక్క అభివృద్ధి కోసం పని చేస్తామని నూతన కమిటీ తెలిపినది.

## పెద్ద అంబర్‌పేట్ అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే

**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, డిసెంబర్ 10:**
పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ పరిధి లోని సదాశివ ఎవెన్స్ లో మంగళ వారం నాడు జరిగిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం లో మునుగోడు నియోజకవర్గం ఎంఎల్ ఏ కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. కాగా ఈ మహా పడి పూజ కార్యక్రమం ను చండూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు గంట



సత్యం గురు స్వామి స్వగృహం సదాశివ ఎవెన్స్ లో జరిగిన శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యుడు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు పలువురు అయ్యప్ప స్వాములు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి పూజను ఘనంగా నిర్వహించారు,

## పరీక్షలను పండుగలా చూడండి

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 10:** పండుగ వస్తే ఎంత ఆనందంగా ఉంటామో పరీక్షలను సైతం అదే పండుగలా చదివి పరీక్షల్లో రాణించాలని కవి,రచయిత,గాయకుడు ,భవిష్య విద్యాసంస్థల ఏకానమిక్ డీన్ కొంపల్లి దశరథ అన్నారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట పబ్లిక్ స్కూల్



నందు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్షలు అంటే భయపడొద్దని భయపడితే చదివింది మర్చిపోతారని తెలి పారు. ఇష్టంగా చదివి పరీక్షలు రాసేటప్పుడు ప్రశాంతమైన మనసుతో ఉండాలని పండుగ సమయాల్లో ఏ విధంగా ఉత్సాహంగా ఉంటామో పరీక్షల సమయంలో అదే విధంగా ఉంటే ఎప్పుడో చదివిన విషయాలు సైతం గుర్తుకు వస్తాయన్నారు. కావున పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పబ్లి క్ స్కూల్ శేష గారి నరేష్, నామాల గురుమూర్తి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### భువనగిరి స్థానిక పరిశ్రమల్లో
## ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**-భువనగిరి ఎమ్మెల్యేను కలిసిన రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగ సంఘాల నేతలు**

**వెలుతురు, యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 10:**
భువనగిరి ఏమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంగళ వారం నాడు కలిసిన రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ నాయక్ ఆధ్వర్యంలో భువనగిరి ఎ



మ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసి స్థానిక పరిశ్రమలలో స్థానికులకు 75% రిజర్వేషన్ చట్టం చేయడం లో కృషి చేయాలని అభ్యర్ధించారు,ఈ రిజర్వేషన్ చట్టం కోసం సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడుతానని అనిల్ కుమార్ రెడ్డి చెప్పారు , ఈ కార్యక్రమం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు సుధాకర్ నాయక్ సంగీత రెడ్డి లు,రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరి ,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు వల్లిటీ సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.


# తెలంగాణ తల్లి విగ్రహ మార్పుపై మండిపడ్డ మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్ మండలం, వెలుతురు, డిసెంబర్ 10:**
మా మట్టి తల్లి గౌరవాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తమ స్వార్థ రాజకీయాల కోసం కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడం తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అవుతుంది. ఈ ప్రజాస్వామ్య విలువలను కూడా అవమానించినట్టే అవుతుంది.

చౌటుప్పల్, మునుగోడు ప్రాంతాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి, మన తల్లి పట్ల మనకున్న గౌరవాన్ని వ్యక్తం చేశాం. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలంగాణ తల్లికి వందనం చేశారు . అనంతరం మాట్లాడుతూ ఈ ప్రాంతం కోసం పోరాడే క్రమంలో తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాము.

అంబేద్కర్ ఆశయాలను స్మరించుకొని ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళం. కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఈ రోజు మరింతగా రాష్ట్ర ప్రజల ముందు ఉంచు తున్నాం. తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం, వారి స్వతంత్రత కోసం ఎంతో మంది పోరాటం చేశారు.

కానీ కాంగ్రెస్ పార్టీ తమ రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ద్వారా ఈ రాష్ట్ర గౌరవానికి





చెడగొట్టింది. ఈ చర్య వారికి ప్రజా వ్యతిరేకతను తెలియజేస్తున్నాదనే విషయం గమ నించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిప్రాయాలే ప్రధానం. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజల అభిప్రాయాలను పక్కన పెట్టి తమ స్వార్థ లబ్ధి కోసం ఇలాంటి చర్యలకు పాల్పడడం బాధాకరం. కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరుపై నా ఆందోళనకరంగా ఉన్నది. తెలంగాణ ప్రజలారా, మన పుట్టిన మట్టిని, మన తల్లిని గౌరవించడం మన ధర్మం. ఈ గౌరవాన్ని నాశనం చేసే వారిని తగిన సమాధానం చెప్పడం మన బాధ్యత. కాంగ్రెస్ పార్టీ తమ తీరును మార్చుకోవాలి. లేకపోతే, ప్రజల తీర్పు వారికి తగిన బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉంది. మన ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంలో ప్రాంత ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం అని అన్నారు.





# సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోలీసుల కార్డన్ సెర్చ్

**శాంతి భద్రతల సంరక్షణకు ప్రజలు సహకరించాలి : సూర్యాపేట డిఎస్పి రవి**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 10:**
శాంతిభద్రతల సంరక్షణకు ప్రజలు సహకరించాలని సూర్యాపేట డిఎస్పి రవి కోరారు.

సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్డు నందు మంగళవారం రాత్రి కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించి, సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం వారిచే అవగాహన కార్యక్రమం పట్టణ పోలీసులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన సూర్యాపేట డిఎస్పి రవి మాట్లాడుతూ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణ కేంద్రం నందు గల 60 ఫీట్ల రోడ్డు విద్యానగర్ ప్రాంతాల్లో సూర్యాపేట పట్టణ పోలీసులు కార్డన్ అండ్ సర్చ్ కార్యక్రమం ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. అనుమతి పత్రాలు లేనటువంటి 52 ద్విచక్ర వాహనాలను, మూడు ఆటోలను సీజ్ చేశామని చెప్పారు. ప్రజలకు, మహిళలకు మెరుగైన భద్రత రక్షణ కల్పించడంలో భాగంగానే ఆకస్మికంగా కార్డెన్ అండ్ సర్చ్ నిర్వహించామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత, దొంగతనాల నివారణ, సీసీ కెమెరాలు ఏర్పాటు, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత మొదలగు అంశాల గురించి ప్రజలకు సూచించారు. పోలీసుల సూచనలు, ఆదేశాలకు అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని కోరారు. వాహనదారులు వాహనాలకు అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. గుర్తింపు లేని వారికి అనుమానితులకి, కొత్త వ్యక్తులకు ఇండ్లు కిరాయికి ఇవ్వవద్దు అని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని డిఎస్పి రవి కోరారు.

# కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌ను కలిసిన భువనగిరి ఎంపీ

**పత్తి కొనుగోళ్లల్లో రైతులను ఇబ్బంది పెడుతున్న సీసీఐ**

**చర్యలను తీసుకోవాలని వినతి**

**వెలుతురు, యాదాద్రి భువనగిరి జిల్లా, డిసెంబర్ 10:**
కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మరియు టెక్స్ టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ లను మంగళ వారం నాడు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పత్తి కొనుగోళ్లలో సీసీఐ రైతులను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లారు,అవాంతరాలు లేని కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అడ్డంకులు పెడుతోందని ఆయన ఆరోపించారు,నాణ్యమైన సరఫరా విధానం మొదలైన వాటి పేరుతో పేద, చిన్న మరియు సన్న కారు రైతులలో ఆందోళన కలిగిస్తుందని కిరణ్ కుమార్ రెడ్డి కేంద్ర మంత్రులకు స్పష్టం చేశారు.

పత్తి నాణ్యత భారత ప్రభుత్వం ఆమోదించిన విత్తనాలపై ఆధారపడి ఉంటుంది. రైతులకు సరఫరా చేసే విత్తనాలలో పత్తి నాణ్యత అనేది ఒక అంశం కాబట్టి నాణ్యతను నిర్ణయించడంలో రైతులకు ఎలాంటి పాత్ర ఉండదని కావున, పత్తి కొనుగోళ్లలో అవాంతరాలు సృష్టించి, రైతులను సీసీఐ ఇబ్బంది పెట్టకుండా చూడాలని కేంద్ర మంత్రులను ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి కోరారు, ఈ మేరకు ఆయన కేంద్ర వ్యవసాయ మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు, అలాగే రైతు సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చర్యలు చేపట్టాలని కోరారు,



# కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి

**- మేకపోతుల వెంకటరమణ, కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు**

**మహబూబాబాద్, వెలుతురు, డిసెంబర్ 10:**
వృత్తిలో ప్రమాదాలు నివారణకు కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. మంగళవారం రోజున జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న అధ్యక్షతన మహబూబాబాద్ జిల్లా కమిటీ సమావేశం పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా వారు హాజరై ప్రసంగించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును జూలై 14 వ తేదీన లస్కర్ గూడ లో గీత కార్మికుల తో సభ నిర్వహించి విడుదల చేశారన్నారు. ఈ ఐదు నెలల కాలంలో పదివేల మందికి మాత్రమే ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి ఈ రక్షణ కవచం పంపిణీ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు 2 లక్షల 50 వేల మంది ఉన్నారు. సభ్యత్వం లేకుండా వృత్తి చేసే వాళ్ళు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. కొన్ని గ్రామాల వారికి ఇంకా రాలేదు. వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారు. మిగతా వాళ్లంతా ఎప్పుడు ఇస్తారా అని ఎదురుచూస్తున్నారన్నారన్నారు.

పెండింగ్ ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్షలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

యాదాద్రి భువనగిరి జిల్లాలోని నందనం లో గత ప్రభుత్వ హయాంలో నీరా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 8 కోట్ల బడ్జెట్ కేటాయించింది. బిల్డింగ్ నిర్మాణం పూర్తయింది. అందుకు సంబంధించిన మిషనరీ ఏర్పాటు చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనము, మిషనరీ గురించి ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నేడు పడావు పడి ఉన్నాయి. ప్రభుత్వం వెంటనే దీన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న మాట్లాడుతూ జిల్లాలో ఉన్న గీత కార్మికులందరికీ సభ్యత్వం, పెన్షన్ , సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని అన్నారు. ఇటీవల జరిగిన మహబూబాబాద్ జిల్లా సదస్సును జయప్రదం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో... గునిగంటి మోహన్ మోడంవెంకటేశ్వర్లు బబ్బురి ఉప్పలయ్యపానుగంటి వీరస్వామి మొగుళ్ళ యాకన్నా శీలం సత్యనారాయణ రెడ్డి మల్ల శ్రీనివాస్ గుదే వెంకన్న గునగంటి మల్లయ్య ఆనపురం రవి కొయ్యడి యాకన్న గిరగాని శ్రీనివాస్ దోమటి సోమయ్య ముంజల వీరస్వామి రాగి పెళ్లి వెంకటేశ్వర్లు గుర్తురు రామన్న తదితరులు పాల్గొన్నారు.




# బొంతల రాజేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్

**బొంతల రాజేష్‌ను పరామర్శించి, ధైర్యం చెప్పి, యశోద డాక్టర్లను చికిత్స వివరాలు అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని సూచించిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్**

**గోదావరిఖని, డిసెంబర్. 10, (వెలుతురు):**
హైదరాబాద్,గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు సోమజిగూడాలో ఉన్నటువంటి యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ రామగుండం కార్పొరేటర్ , కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్‌ని మంగళవారం, రామగుండం ఎమ్మెల్యే, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, హాస్పిటల్ లో పరామర్శించి , బొంతల రాజేష్ ,కి ధైర్యం చెప్పి, వైద్యులను చికిత్స గురించి వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వీరి వెంట కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు గౌస్ బాబా, తదితరులు ఉన్నారు.





## గురుకుల సంక్షేమ హాస్టల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

**పుల్లూరి సింహాద్రి పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు**

**బండి రవి పివైఎల్ జిల్లా కోశాధికారి**

సూర్యాపేట డిసెంబర్ 10,వెలుతురు న్యూస్: సంక్షేమ హాస్టళ్లో,గురుకులాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని మంగళవారం సూర్యాపేట కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోట చలం కు పి.డి.ఎస్.యు - పివైఎల్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించడం జరిగింది.

ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, పివైఎల్ జిల్లా కోశాధికారి బండి రవి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లో, గురుకులాలలో గత కొన్ని రోజులుగా భోజనంలో నాణ్యత లోపం వలన రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ మూలంగా అనేక మంది విద్యార్థులు అనారోగ్య బారిన పడి హాస్పటల్ పాలవుతున్నారని, కొంతమంది విద్యార్థులు చనిపోతున్నారని అన్నారు. జిల్లా వైద్య అధికారులు వెంటనే స్పందించి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలో, సంక్షేమ హాస్టళ్లో, ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు వైద్య సేవలు అందించాలని కోరారు. విద్యార్థులకు మెడికల్ కిట్లు అందించాలని కోరారు. విద్యార్థులకు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వారానికి ఒక్కసారైనా డాక్టర్లు ప్రభుత్వ పాఠశాలను, గురుకులాలను, సంక్షేమ హాస్టల్ ను సందర్శించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్, పివైఎల్ డివిజన్ నాయకులు వీరబోయిన లింగయ్య, దూదిపాల ప్రవీణ్, మహేష్, వినయ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

వెలుతురు న్యూస్ సూర్యాపేట డిసెంబర్ 10: గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశ నిర్వహించారు. త్వరలో జరగబోవు గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ పి.రాంబాబు తో కలిసి జిల్లాలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముసాయిదా పోలింగ్ స్టేషన్లు వివరములు పై గుర్తింపు పొందిన రాజకీయ నాయకును సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలు ఉంటే తెలుపవలసిందిగా కోరినారు. ముసాయిదా ఓటర్ల జాబితా ఎలాంటి తప్పులు లేకుండా డబల్ ఎంట్రీ లేకుండా చూడాలని పోలింగ్ సెంటర్లు అందరికీ అనుకూలంగా ఉండేటట్లు చూడాలని కలెక్టర్ అధికారుల ఆదేశించారు. ముసాయిదా ఓటర్ల జాబితా పొందిన రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డీపీఓ నారాయణరెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు అధికారి వివి అప్పారావు, ఎలక్షన్ సూపరింటెండ్ శ్రీనివాసరాజు, వేణు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలైన ఇండియన్ కాంగ్రెస్ నుంచి రాజేశ్వరరావు, బి ఆర్ఎస్ నుంచి సత్యనారాయణ, బిజెపి నుండి ఎంది అబిద్, సిపిఐ నుండి కోట గోపి, సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ నుండి కులిపోయిన కిరణ్, వైఎస్ఆర్పి నుండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కోసం బిఎంఎస్ నిరంతర పోరాటం...

**బిఎంఎస్ విజయగాథ కరపత్రం ఆవిష్కరణలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్**

కరీంనగర్, వెలుతురు డిసెంబర్ 10: దేశంలోని అన్ని వర్గాల కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోసం బిఎంఎస్ 70 ఏళ్లుగా నిరంతర కృషి చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్లో భారతీయ మజ్దూర్ సంఘ్ 70 సం,,ల లో సాధించిన విజయాలను, కార్మికుల అభివృద్ధి కోసం బి ఎం ఎస్ చేసిన పోరాటాల కృషిని తెలియజేసే కరపత్రంను భారత్ మజ్దూర్ సంఘ్ నేతలు కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఎంఎస్ రాష్ట్ర




ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర అన్నారు. బి.ఎం.ఎస్ చేసిన సైద్ధాంతిక పోరాటాల ద్వారానే కార్మికులంతా బి ఎం ఎస్ ను ఆదరించినారన్నారు. కార్మికుల ఆదరణతో 1989 నుండి కేంద్ర ప్రభుత్వాలు బి ఎం ఎస్ ని దేశంలో నే అతి పెద్ద కార్మిక సంఘం గా గుర్తించిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో కూడా బిఎంఎస్ కు ఎంతో గుర్తింపు ఉందన్నారు. బి ఎం ఎస్ ఫౌండర్ దత్తోపంత్ ఠేంగ్డి సంస్థ కోసం ఆయన చేసిన విశేష కృషి, భావితరాల కోసం చూపిన మార్గం తో నేడు బిఎంఎస్ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. ప్రపంచంలో రాజకీయాలకు అతీతంగా నడుస్తున్న ఏకైక కార్మిక సంఘం భారతీయ మజ్దూర్ సంఘ్ అని, ఇది బిఎంఎస్ కు దక్కిన గొప్ప గౌరవం లాంటిదన్నారు. జి-20 సదస్సులో భాగంగాఎల్-20కి అధ్యక్షత వహిస్తున్నది బి.ఎం.ఎస్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పసుల శ్రవణ్, తోట్ల శ్రీనివాస్, కార్యకర్తలు శంకర్, శివ, కమలమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పడిపోతున్న ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 10 (వెలుతురు): దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలపై చలి పంజా విసురు తున్నది. ఢిల్లీ సహా పలు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు చలికి గజగజ వణుకుతున్నారు. దేశ రాజధాని ఢిల్లీతోపాటు జమ్మూ కశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, యూపీలో చలి తీవ్రత పెరిగింది. పలుచోట్ల దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంగళవారం ఉదయం ఢిల్లీలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8.0 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. జమ్మూ కశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గరిష్ఠంగా 10 డిగ్రీల సెల్సియస్, కనిష్ఠంగా మైనస్ 2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. ఇక ఉత్తరప్రదేశ్‌లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. దీంతో ప్రజలు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు.

# బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ముసుగులు తొలగించండి

**మహనీయుల విగ్రహాలపై ఉన్న ముసుగులు తొలగించాలని తిమ్మాపూర్ మండల జేఏసీ నాయకుల డిమాండ్....**

**ఎమ్మార్వోకు, జిల్లా కలెక్టర్ కు వినతి**

తిమ్మాపూర్, వెలుతురు డిసెంబర్ 10: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు గత రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబుజగ్జీవన్ రాం విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను వెంటనే తొలగించాలని తిమ్మాపూర్ మండల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తిమ్మాపూర్ మండల ఎమ్మార్వోకు, ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు తిమ్మాపూర్ జేఏసీ నాయకులు ఫిర్యాదు చేసారు. గత రెండేళ్ల క్రితం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆవిష్కరించకుండా ముసుగులు వేసి ఉంచారని, దాదాపు రెండు సంవత్సరాలు గడిచిపోయిన ముసుగులు తొలగించని పరిస్థితి ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య ఏర్పడిన కొన్ని అనివార్య కారణాల వల్ల వచ్చిన సమాచారం లోపం తో మహనీయుల విగ్రహాలు ఆవిష్కరణ కు నోచుకోవడం లేదని ఫిర్యాదు లో పేర్కొన్నారు. ఇట్టి విషయం పై గత ప్రభుత్వంలో ఉన్న మంత్రి, ఎమ్మెల్యే,సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేసారు.మహనీయుల విగ్రహాలను



నెలకొల్పినప్పటికి వాటిని ఆవిష్కరించకుండా సంబంధిత అధికారులు ఒక విధంగా ప్రజాస్వామ్య వాదుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు.

ఆవిష్కరణకు నోచుకోకుండా ఉండటంతో ముసుగులను తొలగించాలని నిరసనలు చేస్తే, నిరసనకారులను అడ్డుకోవడానికి



ప్రయత్నిస్తున్నారని , బందోబస్తు పెట్టి మరి ముసుగులు తొలగించకుండా చేస్తున్నారన్నారు.

దేశ ప్రజలందరూ తమ ఆరాధ్య దైవంగా భావించే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకున్న ముసుగులను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని జేఏసీ నాయకులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ లు మాతంగి శంకర్, దుండ్ర రాజయ్య,బోయిని తిరుపతి,వంతడుపుల సంపత్, అంబాల సతీష్, పార్నంది జలపతి, తీన్మార్ మల్లన్న కమిటీ సభ్యులు అఖిల్ పాషా, ఖమ్మం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణ, నీతినిజాయితితో విధులు నిర్వర్తించాలి

**ఇతర శాఖల విధులతో పోలిస్తే పోలీసు డ్యూటీ సవాళ్లతో కూడినది..:**

**నూతన సాయుధ దళ (ఎఆర్ )కానిస్టేబుళ్లకు పోలీస్ కమీషనర్, ఎం.శ్రీనివాస్,దిశా నిర్దేశం**



గోదావరిఖని, డిసెంబర్. 10, (వెలుతురు): ఉన్నత చదువులు చదివి పోలీస్ ఉద్యోగ ప్రయత్నంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని పోలీసు శాఖలో పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ఎంపిక చేయబడిన ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలని కష్టపడి సాధించిన ఉద్యోగానికి సార్థకత తీసుకురావాలని రామగుండము పోలీస్ కమీషనర్, ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, పేర్కొన్నారు.

నూతన సాయుధ దళ (ఎఆర్)కానిస్టేబుళ్లతో మంగళవారం, కమీషనరేట్ కార్యాలయంలోని సమావేశ హాల్ లో ఎఆర్ పోలీసు విధులు గురించి, క్రమశిక్షణ, తదితర అంశాల గురించి పోలీస్ కమీషనర్,దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా సిపి,మాట్లాడుతూ ... మీరు ఎంచుకొన్న, చేస్తున్న ఉద్యోగం లో విధులు గర్వంగా నిర్వర్తించండి. ఈ ఉద్యోగాల్లో ఉన్నంత సమయం క్రమశిక్షణతో సమయపాలన పాటిస్తూ, ఎంచుకొన్న ఉద్యోగాన్ని అప్పటోతోవప్పగించిన విధులు గర్వంగా నిబద్ధతతో నిర్వహించమన్నారు. పోలీస్ జీవితంలో క్రమశిక్షణ ఎంతో ముఖ్యమైనదని సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూఅధికారుల మన్ననలు పొందాలని శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. అర్మ్ద్,ఫోర్స్,

సిబ్బంది అన్ని రకాల విధులునిర్వహించడం జరుగుతుంది. ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించినప్పుడు సమయానుకులంగా ఎలా ప్రవర్తించాలి, గార్డ్ డ్యూటీ విధులు , విఐపి లకు పిఎసోఓ లుగా విధులు, బిడిటీమ్స్, బాంబు స్క్వాడ్ విధులు, ఎస్కార్ట్ డ్యూటీలు, స్పెషల్ పార్టీ విధులు, ఇతర ముఖ్యమైన బందోబస్తు డ్యూటీ లు చేసేటప్పుడు ఎలా ప్రవర్తించాలి, ప్రజలతో మర్యాదగా మాట్లాడాలి ప్రవర్తించాలి అనే అంశాలువివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలనిపోలీస్ శాఖలో,ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యో గమని మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. అధికారులు అప్పగించిన బాధ్యతను సక్ర మంగా నిర్వర్తించాలని సూచించారు. ఉన్నతాధికారుల నుండి సంపూర్ణసహాయ సహకారాలు అందుతాయని, క్రమశిక్షణతో పని చేయాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనేఉన్నతాధికారుల,దృష్టికి,తీసుకు

రావాలని కోరారు. నీతి,నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, నీతి నిజాయితీ నిబద్దత ఎలాంటి ప్రలో భాలకు గురికాకుండా పనిచేసి పోలీస్ వ్యవస్థకు, కమీషనరేట్ కు, తెలంగాణ పోలీస్ కు, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని కోరారు.

ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఏ ఆర్ ఏసిపిలు ప్రతాప్, సుందర్ రావు,ఆర్ఐలు దామోదర్, వామనమూర్తి, శ్రీనివాస్,మల్లేశం, సంపత్,లు పాల్గొన్నారు.

# తెలంగాణ అస్తిత్వ చిహ్నం.. మన తెలంగాణ తల్లి విగ్రహం

**- కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు..**

**మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**

గోదావరిఖని, డిసెంబర్. 10, (వెలుతురు): తెలంగాణ అస్తిత్వ చిహ్నం.. మన తెలంగాణ తల్లి విగ్రహం...కొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నదని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్, అన్నారు. మంగళవారం బి.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్, పిలుపు మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...

నిజాం పాలన నుంచి విముక్తి కోసం కమ్యూనిస్టుల సాయుధ పోరాటం నడిపిస్తున్న కాలం లో నైజాం పాలకుల సాంస్కృతిక ఆచారాలు తప్ప, తమ సొంత భాష సంస్కృతి వంటి తెలంగాణ ప్రజల అస్తిత్వానికి ఆనాటి రాజరిక పాలనలో అంతగా చోటులేకుండదన్నారు. నాటి మద్రాస్ ఉమ్మడి రాష్ట్రంలో భాగమైన ఆంధ్రా ప్రాంతం ప్రత్యేకాంధ్ర కోసం పోరాటాలు భాగంగానడిపించిన అయితే...అనంతర కాలంలో తెలంగాణను విలీనం చేసుకున్న నాటి ఆంధ్రా నాయకత్వం, ఆంధ్రా మాత' భావనను వదిలివేసిందని తెలంగాణ తల్లి భావనను విస్మరింపచేసిందని, రెండింటినీ పక్కకు పెట్టి, తెలుగు తల్లి అనే భావనను ముందుకు తీసుకువచ్చారన్నారు.

కుట్రపూరితంగా తెలంగాణ అస్తిత్వాన్ని మరిపించ చూసరని 'మా తెలుగు తల్లికి మల్లె పూదండ' అంటూ ఆంధ్రా నాయకత్వం మనతో కూడా పాటలు పాడించిందని గుర్తు చేసారు. ఒక ప్రాంత ప్రజల అస్తిత్వానికి చిహ్నంగా వుండాల్సిన తల్లి రూపం దివ్యంగా భవ్యంగా భగవత్ స్వరూపంగా వుండాలె... ప్రజలు చూడగానే చేతులెత్తి నమస్కరించుకునే విధంగా వుండాలె. ఇది మనతెలంగాణ సంప్రదాయమన్నారు.

అనివార్యంగా అస్తిత్వభావన ముందుకు వచ్చిన నేపథ్యంలో



తెలంగాణకొత్త తెలంగాణ తల్లి పేరుతో కాంగ్రెస్ కుట్రలు చేస్తుందని ఈ చారిత్రక నేపథ్యం తెలంగాణసాంస్కృతిక వారసత్వం గురించిన కనీస సోయిలేని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి పిచ్చి పిచ్చిగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ తల్లిపై రేవంత్ రెడ్డి రాజకీయ కుట్రతో తెలంగాణ తల్లినిఅవమానించేలా డ్రామా కార్యక్రమం చేపట్టారన్నారు. తెలంగాణ తల్లి వెనుకబడ్డ ప్రాంతానికి గుర్తుగా కళావిహీనంగా కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తును ప్రచారం చేస్తున్నట్లుగా ఉందని తెలంగాణ తల్లి మిగతా అందరు తల్లుల లాగానే సిరిసంపదల ప్రతీకగా ఉండాలే తప్ప పేదగా ఉండకూడదని... ఇది తెలంగాణ అస్తిత్వాన్ని అవమానించడమే అవుతుందన్నారు.

తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం అనేది, ఇది రేవంత్ ఆలోచనే అనుకోవడానికి లేదు, ఇది కాంగ్రెస్ కుట్ర అన్నారు. ముందు బతుకమ్మ చీరలను తీసేసారు.... ఇపుడు బతుకమ్మనే తీసేసారు... రాను రాను రాష్ట్రాన్ని కూడా తీసేసి విలీనం అంటారు. కాపాడ్చుకన్నారు. చెయ్యి గుర్తు కనిపించాలి అనే ఉద్దేశ్యంతో బతుకమ్మను నిమజ్జనం చేశారన్నారు.

మీరు చెరిపేస్తున్నది... కేసీఆర్,గుర్తులు కాదు తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకలన్నారు. కాకతీయ కళాతోరణం ఎందుకన్నారు... ఇప్పుడు తెలంగాణ తల్లే వద్దంటున్నారు ఇలాగే తెలంగాణ సమాజం ఊరుకుంటే.. రేపు తెలంగాణ రాష్ట్రమే ఎందు కంటారన్నారు. తెలంగాణ తల్లి చేతులలోని బతుకమ్మను తీసేసినా కాంగ్రెస్ కు తెలంగాణ గడ్డపై ఇగా బతుకులేదు.

తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవంపై కాంగ్రెస్ చేసిన దాడి ఇది, ప్రభుత్వాలు మారితే తరాలకు మారాలి గాని తల్లి రూపురేఖలు కాదని ఈ కాంగ్రెస్ తల్లికి ఎప్పటికి తెలంగాణ గల్లీలో స్థానం ఉండదని తెలిపారు.

తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినందుకు ఈ ముఖ్యమంత్రికి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ ప్రజలు ఎప్పటికి క్షమించరన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కల్వచర్ల కృష్ణ వేణి అయత శివకుమార్, కుమ్మరి శ్రీనివాస్, కవిత సరోజిని మాల విజయ రెడ్డి, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, చెలకలపల్లి శ్రీనివాస్, మేతుకుదేవరాజ్ నారాయణదాసు మారుతి, బొడ్డు రవీందర్ మేడి సదయ్య, పిల్లి రమేష్, నట్టు శ్రీనివాస్, ముద్దసాని సంధ్యా రెడ్డి, తోకల రమేష్, ఇరుగురాళ్ల శ్రావన్, కిరణ్, జీ బుర్ర వెంకటేష్, ఆవునూరి వెంకటేష్, కర్రావుల రామరాజు, వడ్డకొండ మహేందర్, గుర్రంపద్మ,మహాలక్ష్మి , పాల్గొన్నారు.

# 11గనిపై సంస్థ మన గని, మన బాధ్యతలు

**- ఆర్ జి.వన్ జిఎం, లలిత్ కుమార్**

గోదావరిఖని, డిసెంబర్. 10, (వెలుతురు): ఆర్.జి.1 ఏరియా జీడికే 11 ఇంక్లైన్ నందు,మంగళవారం,మల్లి డిపార్ట్ మెంటల్ సమావేశంఆర్,జీ.వన్, జిఎం మేనేజర్, డి లలిత్ కుమార్, ఆధ్వర్యంలో మన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం, మొదటి రెండవ బదిలీలలో నిర్వహించడం జరిగినది.

మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాల గురించి కమిటీ సభ్యులు తెలియజేస్తూ సింగరేణి సంస్థ చైర్మెన్%ఈ%మేనేజింగ్ డైరెక్టర్,ఎన్.బలరామ్ , ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనుల పై "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం" నిర్వహించుకోవడం జరుగుతుందని ఇందులో భాగంగా మన సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ మన సంస్థ,మన గని,మన భాధ్యతలను వివరించే ఇట్టి మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశం నిర్వహించడం ద్వారా తమ వంతుగా ప్రతి ఒక్కరు.వివిధ సలహాలు ఇవ్వడం ద్వారా.సంస్థపై అంకితభావం,నమిష్ఠి కృషితోనాణ్యత, ఉత్పత్తి,ఉత్పాదకతలు పెంచుకుని సంస్థను ముందుకు తీసుకుపోదాం అనే నినాదంతో కంపెని వ్యాప్తంగా ఇట్టి సమావేశాలను నిర్వహించుకోవటం జరుగుతుందని అన్నారు.



మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించడం జరిగినది. ఉత్పత్తి ఉత్పాదకత, బొగ్గు రవాణా,ఓవర్ బర్డెన్ తరలింపు, నెల వారిగా నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్, ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోషం, ఏరియా ఇంజనీర్ డి.వి రావు, ఐఇడి విజయం అంజనేయులు, ఏజంట్ చిలక శ్రీనివాస్, డీజీయం పర్సనల్ కిరణ్ బాబు, ఫైనాన్స్ డీజియం దసలక్ష్మి భాయి, మేనేజర్ కోలా మల్లేశం,కమిటీ సభ్యులు రాజన్న, నాయిని శంకర్, మహేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు

### అనుమతి లేని డ్రోన్ డిజెసౌండ్స్‌పై చర్యలు : సిపి శ్రీనివాస్

**గోదావరిఖని, డిసెంబర్. 10, (వెలుతురు):** సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,ఐజి, ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈచర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఈ నిషేధాజ్ఞలు 01-12-2024 నుండి 01-01-2025 వరకు, కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.1348 ఫసలీ నిబంధనలు, నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

### డీజే,డ్రోన్‌లపై నిషేధాజ్ఞలు పొడగింపు

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.

ఈ నిషేధాజ్ఞలు 01-12-2024 నుండి 01-01-2025 వరకులి కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితిపొడిగించబడే అవకాశం



ఉందని అన్నారు.భారతియ న్యాయ సంహిత, బి ఎన్ ఎస్,223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## ప్రత్యామ్నాయ స్థలం కేటాయించకుండా, యు.రాములు స్థూపాన్ని తొలగిస్తామంటున్న ఇంచార్జి కమిషనర్ అరుణ శ్రీ

# ఏకపక్షంగా వివరించడం సరి అయింది కాదు

### - ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ

**గోదావరిఖని, డిసెంబర్. 10, (వెలుతురు):** ప్రత్యామ్నాయ స్థలం కేటాయించకుండా రామగుండం అభివృద్ధి కోసం గత 20 సంవత్సరాలుగా ఉన్న యు.రాములు స్థూపాన్ని తొలగిస్తామనడం మున్సిపల్ కార్పోరేషన్ ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ ఏకపక్షంగా స్థూపాన్ని తొలగిస్తామని మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్ తెలుపడం జరిగిందన్నారు. అందుకు తాము రామగుండం అభివృద్ధికి సహకరిస్తామని కానీ తమకు స్థూపం నిర్మాణానికి స్థలాన్ని చూపించి, స్థూపం నిర్మించి ఇవ్వాలని కోరడం జరిగిందని తెలిపారు. కానీ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్చార్జి కమిషనర్ అలా



వ్యవహరించడం సరిదాకని ఐ ఎఫ్ టి యు,రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ అన్నారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐ ఎఫ్ టి యు, నేత యు. రాములుకు ప్రాంత ప్రజల కోసం, కార్మికవర్గ సమస్యల కోసం ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి అకాలమరణం తర్వాత ఆయన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ మెడికల్ కళాశాలకు వెళ్ళే దారిలో రోడ్డు పక్కన 20వ సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసుకున్న స్మారక కుదరని అది ప్రభుత్వ స్థలం అంటూ చెప్పడం సరికాదన్నారు. ప్రజల మనోభావాలతో ముడిపడి ఉన్న యు.రాములు స్థూపం విషయంలో ఇలాంటి ఆలోచన చేయడం సరైందికాదని ఈ విషయంలో మున్సిపల్ ఇన్చార్జి కమిషనర్,మరోమారు ఆలోచన చేసి స్థూపం నిర్మాణానికి స్థలం చూపించాలని కోరారు.

ఈ విలేఖరుల సమావేశంలోఐ ఎఫ్ టి యు,రాష్ట్ర నాయకులు బి. అశోక్, నాయకులు ఏం,చంద్రయ్య, కే మల్లేష్,ఏం కొమరయ్య, ఎస్ తిరుపతి, దావనపల్లి రాజేశం,ఎడ్ల రవి, పాల్గొన్నారు.

## ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను

# నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది

### - బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి

**గోదావరిఖని, డిసెంబర్. 10, (వెలుతురు):** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం యేడాది పాలనలో దారుణంగా విఫలమయిందని బీజేపీ రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేరుగు హనుమంతు గౌడ్, ఆరోపించారు.

గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చనందున ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడానికి యేడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆరు గ్యారంటీలు 66 మోసాల పేరుతో నిరసన కార్యక్రమాలకు సిద్ధం కావడం జరిగిందని



తెలిపారు. అందులో భాగంగా బుధవారం, రాష్ట్రవ్యాప్తంగా బైకు ర్యాలీ కార్యక్రమానికి పార్టీ పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. రామగుండంలో కూడా బైక్ ర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి పాలనలో, రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, పాలనలో ప్రజలు భయంగా బతుకుతున్నారని ఆరోపించారు. రామగుండం పట్టణంలో అభివృద్ధి పేరుతో ఎప్పుడు ఎవ్వరికి నోటీసులు అందుతాయో, ఎవ్వరి కొంప కూల్చుతారో అన్నభయంలో ప్రజలు ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా బీజేపీఉద్యమించబోతుందని తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమాలకు జిల్లా యాత్ర ప్రముఖ్‌గా కాసిపేట శివాజీ, రామగుండం నియోజకవర్గ ప్రముఖ్‌గా మేరుగు హనుమంత్ గౌడ్, సహ ప్రముఖ్‌గా పిడుగు కృష్ణ, వ్యవహరిస్తారని సంధ్యారాణి వెల్లడించారు. ఈ విలేఖరుల సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాశిపేట శివాజీ, ఓబిసి మొర్చా కార్యవర్గ సభ్యులు పిడుగు కృష్ణ,నాయకులు కొమల్లమహేష్, జక్కులనరహరి, పెద్దపల్లి రవీందర్, విశ్వాస్,కొండపర్తి సంజీవ్,రమేష్,నవీన్, స్వామి, భూమన్న,గట్టన్న, పాల్గొన్నారు.

## రాష్ట్ర విభజనను పార్లమెంట్‌లో

# తలుపులు మూసేసి చేశారు

### ఏపీకి జరిగిన అన్యాయంపై తాను పదేళ్లుగా పోరాడుతూనే ఉన్నా

### ఎన్డీఏలో కీలకంగా ఉన్నందున పవన్ ఆ బాధ్యత తీసుకోవాలి

### రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలి

### పవన్ కళ్యాణ్‌కు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి లేఖ

**అమరావతి,డిసెంబర్10(వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను పార్లమెంట్‌లో తలుపులు మూసేసి చేశారన్న ఉండవల్లి అరుణ్ కుమార్.. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై తాను పదేళ్లుగా పోరాడుతూనే ఉన్నానని చెప్పారు. ఈ విషయమై సుప్రీంకోర్టులో తాను పిటిషన్ వేస్తే.. కేంద్రం ఇన్నేళ్లయినా కౌంటర్ దాఖలు చేయలేదని చెప్పారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్నందున పవన్ కళ్యాణ్ ఆ బాధ్యత తీసుకోవాలని.. రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలని ఉండవల్లి సూచించారు. ఈ విషయంలో తాను సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ కనీసం కౌంటర్ దాఖలు చేయలేదన్నారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ. 74542 కోట్లు బకాయిలు రావాలని ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ తేల్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాత 2018లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు కలిసి ఈ విషయమై చర్చించానని.. దీనిపై లోక్ సభలో చర్చించేందుకు నోటీసు ఇవ్వాలని, సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారని చెప్పారు. కానీ అవి ఇప్పటికీ అమలు కాలేదని ఉండవల్లి విమర్శించారు. 2019లో విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మనకు



జరిగిన అన్యాయంపై పార్లమెంటులో చర్చించాలని, సుప్రీంకోర్టులో ప్రస్తావించాలని తీర్మానించామని.. కానీ నాటి ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని ఉండవల్లి అరుణ్ కుమార్ లేఖలో పేర్కొన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని.. ఆ తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా తాను లేఖ రాశానని కానీ తనకు ఎలాంటి సమాధానం రాలేదని ఉండవల్లి పేర్కొన్నారు. అయితే 2022లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ .. తాను వేసిన పిటిషన్‌పై విచారణను మూసివేయాలని కోరినట్లు ఉండవల్లి గుర్తుచేశారు. 2014 ఫిబ్రవరిలో పార్లమెంటులో జరిగిన ఘటనలపై, ఏపీకి జరిగిన అన్యాయంపై టీడీపీ, వైసీపీ సభ్యులు చర్చకు నోటీసులు ఇవ్వడం లేదన్న ఉండవల్లి.. ఎక్కడైతే మన నోరు నొక్కి సభా నిబంధనలను తుంగలో తొక్కి భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారో... అక్కడే మనకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాలని కోరారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయే కూటమిలో ఉండటంతో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఇదే సరైన సమయమని ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు.

ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, ఏపీకి జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసు లిప్పించాలనీ, సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ఉండవల్లి అరుణ్ కుమార్ పవన్ కళ్యాణ్‌ను కోరారు.

# మంత్రివర్గ ఉప సంఘం హామీ ఇచ్చిన విధంగా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

### - టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ అనిల్ కుమార్

**కామారెడ్డి జిల్లా వెలుతురు డిసెంబర్ 10:** మంగళవారం రోజున కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వశిష్ఠ డిగ్రీ కాలేజీలో టి పి టి ఎఫ్ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు హాజరై ప్రసంగించడం జరిగింది. మంత్రివర్గ ఉప సంఘం హామీ ఇచ్చిన విధంగా ఉద్యోగ ఉపాధ్యాయుల దాదాపుగా తొమ్మిది నెలల నుండి నుండి విడుదలకు నోచుకోక ఉన్న పెండింగ్ బిల్లును వెంటనే మంజూరు చేయాలని. అలాగే 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ చెందిన ఉపాధ్యాయుల యొక్క పెన్షన్ బెనిఫిట్స్ ఇవ్వకపోవడం శోచనీయం ఉద్యోగులకు సంబంధించిన గ్రాటివిటీ జిపిఎఫ్ అమౌంటు కూడా విడుదలకు నెలల సమయం పట్టడం విచారకరం ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క మెడికల్ సరెండర్ బిల్స్ పెన్షనర్స్ కు సంబంధించిన అన్ని బిల్లులను వెంటనే విడుదల చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర శాఖ డిమాండ్ చేస్తుంది. బిల్లుల విడుదలలో కూడా పైరవీల కు ఆస్కారం ఇచ్చే విధంగా కొన్ని సంఘటనలు వెలుగు చూడడం విచారకరం.

అలాగే ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ డి ఏ లు మరియు ఉద్యోగులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా పి ఆర్ సి కు సంబంధించి కూడా ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర శాఖ పక్షాన ప్రభుత్వానికి విజ్ఞప్తి.

అలాగే 317 జీవో బాధితులందరికీ న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన కూడా పరిష్కరించాలని కోరడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం వారు చేస్తున్న సమ్మెకు టీపీటీఎఫ్ రాష్ట్ర శాఖ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుంది.. ఈ జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతనంగా టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా చింతల లింగం జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వారికి రాష్ట్ర శాఖ పక్షాన అభినందనలు. ఈ కార్యవర్గ సమావేశంలో సిహెచ్ లక్ష్మి, విజయ శ్రీ, తృప్తి శ్రీనివాస్, హరి సింగ్ నరేందర్, గోపి శ్రీనివాస్, సిహెచ్ ప్రకాష్, కృష్ణ, కృష్ణమూర్తి, హరీష్, కే ఎన్ భగత్ రామా గౌడ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




టిపిటిఎఫ్ కామారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు చకినాల అనిల్ కుమార్

# ఏపీలో వాట్సాప్ గవర్నెన్స్ షురూ..

### ఏఐ, డీప్ టెక్‌లతో పౌర సేవలు నిర్వహణ

**అమరావతి,డిసెంబర్10(వెలుతురు):** అందుబాటులోకి వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధం అన్న విషయం అందరికీ తెలిసిందే. ఆ కోవకే చెందిన వార్త ఇది. ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వాట్సాప్ ద్వారా పౌర సేవలు వేగంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. మనం ప్రతీ సమాచారాన్ని పొందడానికి, చేరవేయడానికి వాట్సాప్‌ను ఎలా వినియోగిస్తున్నామో, ఇక ప్రభుత్వం కూడా మనకు అవసరమైన సేవలు వాట్సాప్‌లో అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీంతో ఇకపై వచ్చేదంతా వాట్సప్ గవర్నెన్స్ అంటూ తాజాగా ప్రకటించింది కూడా.

పాలనలో మరింతగా సాంకేతికత వినియోగం అవసరమని, విభాగాల వారీగా రియల్‌టైమ్ డ్యాష్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ ఆ పర్యవేక్షణ బాధ్యతలను ఆర్టీజీఎస్‌కు అప్పగించింది రాష్ట్ర ప్రభుత్వం.సమర్థవంతమైన పాలన అందించేలా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ శాఖలు సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకోవాలని, రియల్‌టైమ్‌లో సమాచారాన్ని సేకరించి మిగిలిన శాఖలతో అనుసంధానం కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల సమాచారాన్ని ఆర్టీజీఎస్ సమీకృతం చేసి, మొత్తంగా పర్యవేక్షించాల్సి ఉంటుందని కూడా బాధ్యతలు ఫిక్స్ చేసారు. మొదటగా ప్రతిశాఖలో సమాచార సేకరణ జరగాలని, తర్వాత ఆ సమాచారాన్ని సమీకృతం చేసుకోవాలని.. అంతిమంగా 'వాట్సప్ గవర్నెన్స్' ద్వారా అత్యుత్తమ సేవలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించింది.

మంగళవారం సచివాలయంలో సీఎంవోతో సహ ఆర్టీజీఎస్‌కు చెందిన అధికారులతో జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. కుల ధృవీకరణ దగ్గర నుంచి ఆదాయ ధృవీకరణ పత్రం, ఇతర ధృవపత్రాలను పొందేందుకు వాట్సప్‌ను వేదిక చేసుకునేలా వ్యవస్థను రూపొందించాలన్నది ప్రభుత్వ ఆలోచన. ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు ఏఐ, డీప్‌టెక్ వంటి టెక్నాలజీ సేవలు వినియోగించుకుని వేగంగా పరిష్కరించాలన్నది ప్రభుత్వ ఆలోచన. వినతుల పరిష్కార విధానం, ప్రజల సంతృప్తి స్థాయి కూడా ఆర్టీజీఎస్ పరిశీలించాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. డ్రోన్లు, సీసీ కెమెరాలు, శాటిలైట్లు, ఐవోటీ డివైజ్‌ల ద్వారా సేకరిస్తున్న విజువల్స్‌ను కూడా సమీకృతం చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇటీవల గూగుల్ మ్యాప్‌ల ద్వారా గుర్తించిన గంజాయి తోటలను డ్రోన్ల సాయంతో ధృవీకరించుకోవడం జరిగిందని.. అలాగే రానున్న రోజుల్లో పంట తెగుళ్లను గుర్తించి, రైతులను అప్రమత్తం చేసేందుకు డ్రోన్లు వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే రాష్ట్రంలోని రహదారులపై జరుగుతున్న ప్రమాదాలకు గల కారణాలను అన్వేషించేందుకు డ్రోన్ల ద్వారా ప్రమాద స్థలాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టిన ధాన్యం సేకరణపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఐవీఆర్ఎస్ ద్వారా చేపట్టిన అభిప్రాయ సేకరణలో నాణ్యతకు తగ్గ ధర, 48 గంటల్లో డబ్బులు జమ చేయడం, రవాణా సౌకర్యం, గోనె సంచుల లభ్యతపై 90 శాతానికి పైగా రైతులు తమ సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. సంతృప్తి స్థాయి తెలుసుకోవడం ద్వారా మరింత మెరుగ్గా సేవలు అందించవచ్చని ముఖ్యమంత్రి అన్నారు. ఒకవేళ ఎక్కడైనా అసంతృప్తి ఉంటే..ఎందుకు వ్యక్తమవుతోందనే దానిని పరిశీలించి తక్షణం ఆ సమస్యను పరిష్కరించాలని




సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే సమాచార ప్రామాణికతను విశ్లేషించి, అవసరమైతే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన హౌస్‌హోల్డ్ జియో ట్యాగింగ్ చివరి దశకు వచ్చిందని, ఇప్పటికే 95 శాతం కుటుంబాల జియో ట్యాగింగ్ పూర్తిచేశామని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ట్యాగింగ్ సక్రమంగా జరిగిందా? లేదా? అనేది సరిచూసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఆధార్ సంబంధిత సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన మరో వెయ్యి ఆధార్ కిట్ల కొనుగోలుకు సంబంధించిన రూ.20 కోట్ల నిధుల మంజూరుకు సీఎం అనుమతిచ్చారు. వీలైనంగా త్వరగా గ్రామ %-% వార్డు సచివాలయాల్లో వెయ్యి ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రంలో రూ.100 కోట్లకు పైగా వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఒకే పోర్టల్‌ను రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ పోర్టల్‌లో కేంద్ర ప్రభుత్వ పరిధిలో చేపడుతున్న 80 ప్రాజెక్టుల సమాచారాన్ని రియల్‌టైమ్‌లో అప్డేట్ చేయాలని చెప్పారు. ష్ట్రంలో జనన - మరణ ధృవపత్రాలు పొందేందుకు తలెత్తుతున్న ఇబ్బందులను శాశ్వత పరిష్కారంగా తీసుకువస్తున్న నూతన వెబ్ పోర్టల్‌ను వచ్చే ఏడాది జనవరి 1న ప్రారంభించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. పంచాయతీ రాజ్ - పట్టణాభివృద్ధి శాఖల సమన్వయంతో ఈ పోర్టల్ కొనసాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు.

# మహిళలకు లాడ్లీ బహనా యోజన కింద ఏటా రూ.15 వేలు

### నేడు లబ్ధిదారుల 19వ విడుత ఖాతాల్లోకి జమ

**న్యూఢిల్లీ,డిసెంబర్10(వెలుతురు):** మహిళల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పథకాలు ప్రవేశపెడుతూ ఉంటాయి. ఈ క్రమంలోనే నెల నెలా అకౌంట్లలో డబ్బులు జమ చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే లాడ్లీ బహనా యోజన కింద మహిళలకు ఏటా రూ.15 వేలు జమ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ లాడ్లీ బహనా యోజనలో భాగంగా 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు లబ్ధిదారుల ఖాతాల్లోకి డబ్బులు జమ చేయనున్నారు. మధ్యప్రదేశ్‌లో అధికారంలో ఉన్న మోహన్ యాదవ్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం.. మహిళల కోసం లాడ్లీ బహనా యోజన పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద లబ్ధిదారులైన మహిళల ఖాతాల్లో నెలకు రూ.1250 జమ చేస్తోంది. మొత్తంగా ఒక్కో మహిళకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా లాడ్లీ బహనా యోజన 19వ ఇన్‌స్టాల్‌మెంట్ కింద రేపు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్.. డబ్బులు అకౌంట్లలో వేయనున్నారు. ఈ సందర్భంగా అర్హులైన మహిళలు.. తమ ఖాతాల్లో డబ్బులు పడ్డాయో లేదో తెలుసుకునేందుకు వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. డిసెంబర్ 11వ తేదీన జన్ కళ్యాణ్ పర్వ్ ప్రారంభించనున్న సీఎం మోహన్ యాదవ్.. లాడ్లీ బహనా యోజన 19వ విడత డబ్బులు విడుదల చేయనున్నారు.లాడ్లీ బహనా యోజన కింద ప్రతీ మహిళకు నెలకు రూ.1250 చొప్పున ఏడాదికి రూ.15వేలు అందనున్నాయి. ఆధార్ కార్డుతో లింక్ అయిన బ్యాంక్ అకౌంట్‌లో నేరుగా డబ్బులు జమ చేయనున్నారు. 2023 జూన్ నుంచి మధ్యప్రదేశ్‌లో మహిళలకు ఆర్థికంగా స్వతంత్ర్యంగా తమ కాళ్ల మీద తాము నిలబడేందుకు, వారి పిల్లలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించేందుకు గానూ బీజేపీ ప్రభుత్వం ఈ లాడ్లీ బహనా యోజనను ప్రవేశపెట్టింది.



లాడ్లీ బహనా యోజన కింద ప్రభుత్వం నుంచి నేరుగా సాయం పొందేందుకు లబ్ధిదారులు తప్పనిసరిగా మధ్యప్రదేశ్‌కు చెందినవారు అయి ఉండాలి. మహిళలకు పెళ్లి అయి ఉండాలి. భర్త చనిపోయిన మహిళలు, విడాకులు తీసుకున్న వారు, ఒంటరి మహిళలలు ఎవరైనా ఈ లాడ్లీ బహనా యోజనకు అప్లై చేసుకోవచ్చు. ఇక మహిళల వయసు.. 21 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉండాలని మధ్యప్రదేశ్ ప్రభుత్వం నిబంధనలు పెట్టింది.



# వీటిదే హవా

**ఆపాదమస్తకం అలంకరించుకునే వస్తువులు, వాడుకునే వస్తువులు ఇలా అన్ని రకాలు ఎప్పటికప్పుడు డిఫరెంట్ స్టైల్స్‌లో మార్కెట్‌లో సందడి చేస్తూనే ఉంటాయి. కానీ కొన్ని ఇలా వచ్చి అలా మాయమవుతుంటాయి. మరికొన్ని ట్రెండ్ సెట్ చేస్తుంటాయి. అలా నూతన సంవత్సరంలో కూడా ఏమాత్రం హవా తగ్గని కొన్ని స్టైల్స్‌లో ఇవి కొన్ని**



### హాఫ్ మూన్ బ్యాగ్

బకెట్ బ్యాగ్స్ ట్రెండ్ పోయి ఇప్పుడు ఆఫ్ మూన్ బ్యాగ్స్‌కి మహర్దశ మొదలయింది. పొడవాటి షోల్డర్ స్ట్రిప్స్, అర్ధచంద్రాకారంలో ఉండే ఈ బ్యాగులు ఎప్పుడైనా ఎక్కడికైనా తీసుకెళ్లడాన్ని సౌకర్యవంతంగా ఉంటాయి. ఇవి రకరకాల రంగులు, షేడ్స్‌లో కూడా లభిస్తున్నాయి.







### స్పానిష్ ఇన్‌స్పిరేషన్

ఈ స్పానిస్ ఇన్‌స్పైర్డ్ డ్రెస్ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక నూతన ట్రెండ్‌కి తెర తీసింది. స్పానిష్ సీత్రాలు ధరించే సంప్రదాయ దుస్తులను అనునయిస్తూ రూపొందించిన ఈ స్టైల్ దుస్తులు మార్కెట్‌లో అందరినీ అలరిస్తున్నాయి. వీటిలో షార్ట్‌గా ఉండేవాటిని చోళీపై ధరించినా చాలా అందంగా కనిపిస్తారు.

### డ్రమాటిక్ లిప్స్

పర్పుల్, గ్రీన్ నుంచి బ్లాక్ వరకు అన్ని రంగుల లిప్‌స్టిక్‌లు ట్రై చేస్తున్నారు హాలీవుడ్, బాలీవుడ్ సెలబ్రిటీలు. కొంతమందైతే ఏ వేడుకలో కనిపించినా ఈ డ్రమాటిక్ కలర్ లిప్‌స్టిక్‌తో అదరగొడుతున్నారు. చక్కనమ్మ ఏలా ఉన్నా అందమే అన్న తరహాలో ఎలాంటి రంగు లిప్‌స్టిక్ వేసుకున్నా ఆకర్షణీయంగానే కనిపిస్తున్నారు. ఇప్పుడిది స్టార్ ట్రెండ్‌గా మారింది.



# దుస్తులూ...మందులే!

**కొందరికి ఫలానారోజు ఫలానా రంగు దుస్తులు ధరించాలనే సెంటిమెంట్ ఉంటుంది. మరికొందరు రోజుతో పనిలేకుండా వారికిష్టమైన రంగు వస్త్రాలనే వేసుకుంటుంటారు. ఎవరు ఏది ధరించినా అందంగా కనిపించాలనే ఆశతోనే కదా... అయితే సీజన్‌కి తగ్గట్టుగా ఎటువంటి దుస్తులు, ఎలా ధరిస్తే అందంగా కనిపిస్తామో ఫ్యాషన్ డిజైనర్లని అడగక్కర్లేదు. ఆయుర్వస్త్రాలో ఆ విషయాలు ఉన్నాయి. ఆ విశేషాల్లో ఇవి కొన్ని..**

ఏ కాలంలో ఎటువంటి వస్త్రాలు ధరించాలనే ప్రస్తావన ఆయుర్వేదంలో ఉంది. ఎండాకాలంలో సూర్యకాంతి నుంచి రక్షించుకోవడానికి లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. అలాగే ఎండాకాలంలో వేడి గాలుల నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికి, వెచ్చదనం కోసం మెత్తటి దుస్తులను ధరించాలి. వర్షాకాలంలో వీచే గాలుల నుంచి దేహాన్ని రక్షించుకోవడానికి సిల్క్ వస్త్రాలను ఆశ్రయించాలి. సిల్క్‌ని కౌసియా అని కూడా అంటారు. నార దుస్తులు శరీరం లోని వేడి బయటకు పోకుండా కాపాడతాయి.

### సమ్మర్ స్టైల్స్..

ఈ కాలంలో శరీరంపై మొదటగా కాటన్ దుస్తులు ధరించాలి. దానిపై సిల్క్, దుస్తులు వేసుకోవాలి. వాటిపై స్వెటర్లు వంటివి ధరించాలి. ఆయుర్వేదంలో చెప్పిన సమ్మర్ డ్రెస్సింగ్ స్టైల్స్‌లో ఇది ఒకటి. అలాగే ఈ కాలంలో కాటన్ దుప్పట్లని మంచాలపై వేసుకొని పడుకోవాలి. అంతేకాదు, ఆకర్షణీయంగా కనిపించడానికి ఏవిధమైన దుస్తులు ధరించాలో కూడా ఆయుర్వేదం చెబుతుంది.

### బంగారం...ఆరోగ్యం

బంగారం రోగనిరోధక శక్తిని పెంచేందుకు ఉపయోగపడుతుంది. అందుకే చీర అంచున ఉండే డిజైన్లను బంగారు దారాలతో కుడతారు. ఈ చీర, జాకెట్‌కు ఉండే బంగారు వర్ణపు అంచు శరీరంలోని చేతులు, ఛాతి, వీపు, పాదాలు వంటి భాగాలపై తాకుతూ ఉంటుంది. దీనివల్ల శరీరంలో రక్త ప్రసరణ ప్రభావితం అవుతుంది. అదేవిధంగా వెండికి శరీరంలోని మంట, వేడిని తగ్గించే గుణం ఉంటుంది. అందుకే దీని దారాలతో చీర అంచులని, చేతి భాగాలని, మెడ డిజైన్లు నేస్తుంటారు. ఇవేకాదు రత్నాలు, కాపర్, రాగి తీగలు కూడా శరీరానికి ఉపయోడపడతాయి.

వైద్యపరంగా ఎటువంటి వస్త్రాలు ధరించాలని తెలిపే శాస్త్రం ఆయుర్వసాత్ర. పసుపు, వేప, తులసి వంటి ఔషధాల్లో ముంచి తీసిన దుస్తులు ధరించడం వల్ల పలు వ్యాధులు నయం అవుతాయట. అరేబియా దేశాల్లో ఇప్పటికీ వాళ్లు వేప ఔషధంలో నానబెట్టి ఆరబెట్టిన బుర్ఖాలు ధరిస్తారట. దీనివల్ల ఎండ కారణంగా చర్మంపై ఏర్పడే ర్యాష్ వంటివి తగ్గిపోతాయి. అలాగే కాటన్ స్కార్ఫ్, లెగ్గిన్ వంటి వాటిని పసుపు నీళ్లలో నానబెట్టాలి. మెడపై ర్యాష్, స్కిన్ ట్యాన్ వంటి వాటికి నీమ్ స్కార్ఫ్‌లను ఉపయోగించాలి. అదేవిధంగా దిండు కవర్లు, బెడ్‌షీట్లు వంటి వాటిని వేప ఔషధంలో నానబెట్టి ఆరాక వాడాలి.



ఖాదీ కట్టుకుంటే ఆ కళే వేరు. అవును ఖాదీ వస్త్రాలు ధరిస్తే సంప్రదాయంతో కూడిన హుందాతనం అల్లేస్తుంది. చిన్న పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు వయసుతో నిమిత్తం లేకుండా ఎవరినైనా ఆప్యాయంగా హత్తుకుంటుంది ఖాదీ. కాటన్‌తో పాటు సిల్క్ మరే ఇతర ఫ్యాబ్రిక్స్‌తో అయినా మనమంతా ఒక్కటే అని కలిసిపోతుంది.

ఖాదీ లేదా ఖద్దర్ అని పిలిచే ఈ వస్త్రాన్ని చేతితో వడికి, చేతితోనే తయారుచేస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే వేల మంది నైపుణ్యమైన పనివాళ్లు ఈ పనిని ఎంతో చాకచక్యంగా చేస్తారు. ఖాదీ వస్త్రం చల్లగా, సౌకర్యంగా ఉండటమే కాకుండా పర్యావరణానికి ఫ్రెండ్లీగా ఉంటుంది. పలానా సీజన్‌కే పరిమితం అని కాకుండా అన్ని సీజన్లలో ఖాదీని వేసుకోవచు. ఐదువేళ్ల నాటి ప్రాచీన పద్ధతి అయిన చేతినేతను 1920 నాటి స్వాతంత్ర పోరాటంలో ఒక భాగం చేశారు మహాత్మాగాంధీ. అలా ఖాదీ స్వాతంత్ర పోరాటంలో కూడా భాగమైంది.

# అందమైన 'ఖాదీ' ఫ్యాషన్

స్వాతంత్ర్య సమరయోధులకి చిహ్నంగా నిలిచిన ఖద్దర్ లేటెస్ట్ ఫ్యాషన్ ప్రపంచంలో కూడా ప్రత్యేకంగా నిలిచింది. ఈజిప్టు కాటన్, లినెన్‌లకు సమాధానం మన ఖాదీ అని ఫ్యాషన్‌డిజైనర్లు బలంగా నమ్ముతారు. శరీరానికి ఎంతమెత్తగా హత్తుకుపోతుందో తెలియాలంటే రెండు ఉతుకుల తరువాత చూడాల్సిందే. మిల్లుల్లో తయారయ్యే ఫ్యాబ్రిక్‌తో పోలిస్తే ఖాదీ విభిన్నం. ఖాదీని ప్రధానంగా కాటన్‌గా నేస్తారు కాని సిల్క్, ఉల్ లేదా మరే ఇతర ఫైబర్లతో అయినా కలిసిపోతుంది. వస్త్రానికి విభిన్నమైన లుక్‌ను ఇస్తుంది. ఖాదీ వస్త్రాలు మన దేశంలో అన్ని రాష్ట్రాల్లో లభిస్తాయి. కాని నేత విధానంలో, ఫైబర్ మిక్స్‌ల్లో తేడా వల్ల వాటి తీరులో మార్పు కనిపిస్తుంది.

### లాభాల్లో ఇవి కొన్ని

వేసవిలో చల్లదనాన్ని, శీతాకాలంలో వెచ్చదనాన్ని ఇస్తుంది.

తేలికగా ఉండి శరీరానికి గాలి ఆడేలా చేస్తుంది.

మెత్తటి టెక్చర్, భిన్నమైన ఫ్యాబ్రిక్

### క్లీనింగ్ సీక్రెట్స్

డ్రైక్లీనింగ్ చేయించాలి. లేదా చల్లటి నీళ్లు, మైల్డ్ సబ్బుతో శుభ్రం చేయాలి.

ఖాదీ వస్త్రానికి గంజి తప్పనిసరి. గంజి పెట్టడం వల్ల నలిగిన మడతలు కనిపించవు.

నీళ్లలో జాడించాక గట్టిగా పిండొద్దు. నీడలో ఆరేయాలి. ఎండలో ఆరేస్తే రంగు వెలసిపోయే అవకాశం ఉంది.

ముదురు రంగులను విడిగా శుభ్రం చేయాలి. కెమికల్ బ్లీచ్‌ను ఎన్నటికీ వాడకూడదు.


### ప్రత్యేకతలు ఇవి

ఏ రెండు ఖాదీ వస్త్రాల నేత ఒకేలా ఉండదు. దేనికదే ప్రత్యేకం.

ఖాదీ పనివారిలో 70 శాతం మంది మహిళలే.

ఖాదీ అనేది ఎకో ఫ్యాబ్రిక్. దీని తయారీ వల్ల పర్యావరణ కాలుష్యం జరగదు.

నిరాశ్రయులైన, నిస్సహాయులైన మహిళలకు అండగా నిలుస్తుంది. ఖాదీ వస్త్రాన్ని తయారుచేసి దాని ద్వారా తమ జీవనానికి అవసరమైన డబ్బును సంపాదించుకోగలుగుతారు వాళ్లు.




## మహిళలూ.. మెహందీ డిజైన్లపై

# మోజు ఎక్కువా?

**మెహందీ డిజైన్లపై ఆసక్తి , ప్రత్యేక అలంకరణపై మహిళల దృష్టి కోన్లకు పెరుగుతున్న డిమాండ్**

నేటి సమాజంలో మహిళలు అందంతో పాటు అలంకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. శరీర సౌందర్యం కోసం ఎన్నో జాగ్రత్తలు కూడా తీసుకుంటున్నారు. ప్రతి చోటా బ్యూటీ పార్లర్లు, క్లినిక్‌లు పుట్టుకొస్తున్నాయంటే స్త్రీలు మేని మెరుపునకు ఏ స్థాయిలో శ్రద్ధ తీసుకుంటున్నారో మనం అర్థం చేసుకోవచ్చు. ప్రధానంగా ఆడవాళ్ల అందాన్ని మరింత పెంచేది గోరింటాకు అని చెప్పొచ్చు. అందుకే పండగలు, శుభకార్యాల సమయంలో మెహందీ డిజైన్లపై ప్రత్యేక ఆసక్తి కనబరుస్తుంటారు.



గోరింటాకు పెట్టుకునే సంప్రదాయం ఇప్పటది కాదని చరిత్ర చెబుతోంది. పూర్వం రాజపుత్రలు కొన్ని చెట్లు, పండ్ల నుంచి లభించే రసాలనుంచి శరీరాన్ని అలకంరించుకునేవారిని ఎన్నో గ్రంథాల ద్వారా తెలుస్తోంది. సత్యభామ, రుక్మిణి కూడా శ్రీకృష్ణుడిని ఆకర్షించడానికి గోరింటాకు పెట్టుకునేవారని పురాణం చెబుతోంది. గోరింటాకు ఎర్రగా పండితే చక్కని భర్త దొరుకుతాడని నేటికీ ముసలివాళ్లు మగువలకు చలోక్తులు విసురుతుంటారు.

### గోరింటాకు పూత ఎంతో ప్రీతి

మహిళలు పండగలు, పర్వదినాలు, శుభకార్యాల సమయంలో ముందుగా సమకూర్చుకునేది గోరింటాకు. ఈ గోరింటాకు నూరి చేతులకు కాళ్లకు అందంగా అలంకరించుకుంటూ ఆడవాళ్లు ప్రత్యేకంగా కనిపిస్తుంటారు. ఇందుకోసం ముందుగానే లేత గోరింటాకును సిద్ధం చేసుకుంటారు.

### తయారు చేసే విధానం

ముందుగా చెట్టునుంచి లేత గోరింటాకు కోసి మెత్తగా నూరాలి. అందులో కొంచెం స్పటిక, నిమ్మరసం కలిపి ముద్దయ్యేంత వరకూ నూరాలి. లేదా మిక్సీలో వేసి మెత్తగా రుబ్బాలి. ఆ తరువాత చేతులు శుభ్రంగా కడుక్కొని నచ్చిన విధంగా రకరకాల డిజైన్లు పెట్టుకోవచ్చు. అరిచేతులు, కాళ్లు, మోచేతుల వరకూ గోరింటాకు పెట్టుకోవచ్చు. సుమారు రెండు గంటల తరువాత కడిగేయాలి. శుభకార్యాలు వచ్చాయంటే రాత్రివేళల్లో మహిళలు కబుర్లు చెప్పుకుంటూ, గోరింటాకు పెట్టుకుంటూ కనిపిస్తారు.

### ప్రస్తుతం కోన్‌లదే హవా



ఒకప్పుడు గోరింటాకు పెట్టుకోవడం కోసం మహిళలు ఎంతో వ్యయప్రయాసాలకు గురయ్యేవారు. అయితే నేడు పరిస్థితి మారింది. రడీమేడ్ కోన్లు మార్కెట్లో లభ్యమవుతుండడంతో వాటినే అందరూ వినియోగిస్తున్నారు. కేవలం రూ.15 నుంచి రూ.30 ధరకే రకరకాలు కోన్‌లు దొరుకుతున్నాయి. వీటితో డిజైన్ చేయడం కూడా చాలా తెలిక. అందుకే వీటికి మంచి గిరాకీ ఉంది. డిజైన్ చేసిన అరగంటటోనే అద్భుతంగా పండుతుండడంతో మహిళలు దీనిపై ఆసక్తి కనపరుస్తున్నారు. అంతేగాక కోన్‌లు నిల్వ చేసుకునే అవకాశం ఉందని మహిళలు చెబుతున్నారు. ఇందులో చైనా కోన్‌లైతే డిజైన్ చేసిన వెంటనే కడిగేయవచ్చు. సాదా కోన్‌లైతే అరగంట సమయం కావాలి.

### పెండ్లి కూతుళ్లకు తప్పనిసరి

ముఖ్యగా పెండ్లికూతుళ్లకు గోరింటాకు తప్పనిసరి. వివాహ సమయంలో ముత్తయిదవులు పెళ్లికూతురికి సంపూర్ణంగా గోరింటాకుతో అలంకరిస్తారు. దీనికి తగ్గ విధంగానే చేతులకు ప్రత్యేక గాజులు వేసుకుంటూ ఆకర్షణీయంగా కనిపిస్తుంటారు.

### రడీమేడ్ డిజైన్‌లు

నేడు మార్కెట్‌లో రకరకాల కోన్‌లు, డిజైన్లు లభ్యమవుతున్నాయి. ఆకర్షణీయమైన స్టిక్కర్లు కూడా దొరుకుతుండడంతో మగువలు వాటిపైనే దృష్టి సారిస్తున్నారు. అయితే శరీరానికి స్టిక్కర్లు అంటించుకోవడంవల్ల చర్మవ్యాదులు వ్యాపిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.




## అందమైన లొకేషన్‌లో గేమ్‌ఛేంజర్ పాట చిత్రీకరణ


గ్లోబల్ స్టార్ రాంచరణ్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో వస్తోన్న సినిమా గేమ్‌ఛేంజర్. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవలే నానా హైరానా సాంగ్ విడుదల చేశారని తెలిసిందే. ఈ పాట అందమైన లొకేషన్స్‌లో రాంచరణ్, కియారా అద్వానీ మధ్య కలర్‌ఫుల్‌గా సాగుతుంది.

తాజాగా ఈ సాంగ్ మేకింగ్ వీడియోను, స్టిల్స్‌ను సోషల్ మీడియా ద్వారా అందరితో షేర్ చేశాడు రాంచరణ్. ఈ వీడియో, స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. గేమ్ ఛేంజర్‌లో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

## ఓవర్సీస్‌లో రికార్డుల మోత!

అల్లు అర్జున్, సుకుమార్ కలయికలో తెరకెక్కిన పుష్ప 2: ది రూల్ సినిమా బాక్సాఫీస్ వద్ద రోజుకో రికార్డ్ ను అందుకుంటోంది. కేవలం ఇండియాలోనే కాకుండా విదేశాల్లో కూడా సాలిడ్ రెస్పాన్స్ అందుకోవడం విశేషం. ఎక్కడా తగ్గకుండా రికార్డుల మోత మోగిస్తోంది. ఇక ఓవర్సీస్ మార్కెట్‌లో మరికొన్ని రికార్డులను తిరగరాసింది. మొదటి వారం ముగిసేలోపే సినిమా 19.24 మిలియన్ డాలర్ల (సుమారు 163.3 కోట్ల రూపాయలు) గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది.

2024లో అత్యధిక ఓపెనింగ్ వసూళ్లు చేసిన ఇండియన్ సినిమా గా నిలిచింది. అంతేకాక, ఓవర్సీస్ మార్కెట్ లో బెస్ట్ ఓపెనింగ్స్ అందుకున్న నాలుగో ఇండియన్ సినిమాగా నిలిచింది. ఈ సినిమా నార్త్ అమెరికా మార్కెట్‌లో 9.5 మిలియన్ డాలర్ల వసూళ్లు సాధించి టాప్ లో కొనసాగుతోంది. యూకే అలాగే ఐర్లాండ్ మార్కెట్లలో 1.43 మిలియన్ డాలర్లతో ఊహించని హవా చూపించింది. ఆస్ట్రేలియాలో 1.5 మిలియన్ డాలర్లు, న్యూజిలాండ్ లో 252%ఖ% డాలర్లు వసూళ్లు చేయడమే కాకుండా, మిడిల్ ఈస్ట్, యూఏఈ ప్రాంతాల్లో 3.9 మిలియన్ డాలర్లు రాబట్టి కొత్త రికార్డును సృష్టించింది. జర్మనీ, మలేషియా, సింగపూర్ వంటి చిన్న మార్కెట్లలో కూడా పుష్ప 2 మంచి వసూళ్లు రాబట్టింది. శ్రీలంకలో సైతం 97%ఖ% డాలర్లు సాధించింది. యూరప్ ఇతర ప్రాంతాల్లో, మరియు ప్రపంచవ్యాప్తంగా 1.1 మిలియన్ డాలర్లు వసూళ్లు చేసింది.ఈ లెక్కన, సినిమా మొదటి వారం గ్రాస్ కలెక్షన్స్ 19 మిలియన్స్ దాటడం విశేషం. సినిమాకు ఉన్న భారీ అంచనాలు, ప్రత్యేకంగా హిందీ వెర్షన్ పై ప్రేక్షకుల నుండి వచ్చిన ఆదరణతో ఈ సినిమా రికార్డు స్థాయి వసూళ్లు సాధించింది. ఈ ట్రెండ్ ఇంకొన్ని వారాలు కొనసాగుతుందని, ఆర్‌ఆర్‌ఆర్ లాంటి మరిన్ని రికార్డులను దాటే అవకాశం ఉందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. పుష్ప 2 ద్వారా అల్లు అర్జున్ తన గ్లోబల్ స్టార్ ఇమేజ్ ని మరింతగా బలోపేతం చేసుకుంటున్నారు. ఈ సినిమా ద్వారా వచ్చిన క్రేజ్ ఆయన భవిష్యత్ ప్రాజెక్టులకు మరింత పునాదిగా నిలుస్తుందని చెప్పవచ్చు. సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా తెలుగు సినిమా స్థాయిని పెంచింది. రాబోయే రోజుల్లో పుష్ప 2 ఇంకెన్ని



రికార్డులు తిరగరాస్తుందో చూడాలి.



## ఓటీటీలోకి తంగలాన్ స్ట్రీమింగ్

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం తంగలాన్. హిస్టారికల్ డ్రామాగా పా రంజిత్ దర్శకత్వం వహించిన ఈ మూవీలో మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషించగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 15న తెలుగు,తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఓటీటీ ప్రీమియర్ అప్‌డేట్ వచ్చేసింది. 100 రోజుల తర్వాత ఓటీటీలోకి వచ్చేసింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో ప్రీమియర్ అయింది. ప్రస్తుతం తమిళం, తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. మరి ఓటీటీలో తంగలాన్‌కు ప్రేక్షకులను ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి. ఇంకేంటి తంగలాన్‌పై మీరూ లుక్కేయండి.

ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కించగా.. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు.

## గోల్డెన్ గ్లోబ్ అవార్డుకు నామినేట్ అయిన భారతీయ సినిమా 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్'

ముంబయ్ నర్సింగ్ హెూమ్‌లో పని చేసే ఇద్దరు నర్సుల కథతో పాయల్ కపాడియా రూపొందించిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' ఇప్పటికే పలు అవార్డులు సొంతం చేసుకోగా, ప్రకటించింది.

ఆసియా పసిఫిక్ స్క్రీన్ పురస్కారాల్లో ఐదు నామినేషన్లు దక్కించుకున్న ఈ చిత్రం.. కేన్స్ చలన చిత్రోత్సవాల్లో గ్రాండ్ ప్రిక్స్‌ను కైవసం



మరో రికార్డు సాధించే దిశగా అడుగులు వేస్తోంది. ప్రతిష్ఠాత్మక గోల్డెన్ గ్లోబ్స్ అవార్డుకు నామినేట్ అయింది. ఈ చిత్రం రెండు విభాగాల్లో నామినేషన్ దక్కించుకోవడం విశేషం.

బెస్ట్ నాన్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ మోషన్ పిక్చర్, బెస్ట్ డైరెక్టర్ కేటగిరీల్లో ఈ భారతీయ చిత్రం హాలీవుడ్ సినిమాలతో పోటీ పడుతోంది. 82వ గోల్డెన్ గ్లోబ్స్ అవార్డుల వేడుక వచ్చే ఏడాది జనవరి 5న జరగనుండగా, సంబంధిత వివరాలను జ్యూరీ సోషల్ మీడియా వేదికగా చేసుకుంది. ఈ ఘనతను సాధించిన తొలి భారతీయ చిత్రం ఇదే కావడం మరో విశేషం. ఈ అవార్డులకు ఇప్పటి వరకూ భారతీయ చిత్రాలు అతి తక్కువ సంఖ్యలో నామినేట్ అయ్యాయి.

బెస్ట్ నాన్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ఫిల్మ్, బెస్ట్ ఒరిజినల్ సాంగ్ (నాటు నాటు) విభాగాల్లో ఇంతకు ముందు పోటీ పడిన ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం .. సాంగ్‌కు అవార్డు దక్కించుకుంది. బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఆర్‌ఆర్‌ఆర్ ఆస్కార్ పొందిన విషయం తెలిసిందే.



## వర్మకు ముందస్తు బెయిల్ మంజూరు

టాలీవుడ్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మకు ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. వర్మపై నమోదైన మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ మంజూరైంది. వర్మపై ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఫొటోలు మార్ఫింగ్ చేసి ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఘటనలో ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే.. దీంతోపాటు సినిమా పోస్టర్లపై అనకాపల్లి, తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లలో వర్మ మీద కేసులు నమోదు కాగా.. తాజాగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది.

మద్దిపాడు పీఎస్‌లో నమోదైన కేసులో ఏపీ పోలీసులు పలు మార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ.. విచారణకు హాజరుకాని వర్మ ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కూడా దాఖలు చేశాడు. ఇటీవలే ఈ కేసులో రాంగోపాల్ వర్మకు ఏపీలో హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఆర్జీవీ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన కోర్టు ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## అందుకే పోరాటం చేస్తున్నా : మంచు మనోజ్

టాలీవుడ్ యాక్టర్ మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ కొన్ని రోజులుగా సర్వత్రా చర్చనీయాంశమైంది. ఇప్పటికే మోహన్‌బాబు, కుమారుడు మంచు మనోజ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది, ఈ ఘటనలో కాళ్లకు గాయాలవడంతో మంచు మనోజ్ బంజారాహిల్స్‌లోని టీఎక్స్ ఆస్పత్రిలో చేరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు మనోజ్, మోహన్ బాబు ఒకరిపై ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన ఇంటి దగ్గర హైడ్రామా నేపథ్యంలో నా బిడ్డలు ఇంట్లో ఉండగా ఇలా చేయడం సరికాదు. నా భార్యా పిల్లలకు రక్షణ లేకుండా పోయింది. నా భార్యాపిల్లలకు రక్షణ ఉండేందుకే బౌన్సర్లను తెచ్చుకున్నా. మా బౌన్సర్లను ఎందుకు బయటకు పంపారు. నా కుటుంబానికి రక్షణ




కల్పించాలని పోలీసులను కోరా. పోలీసులను ప్రొటెక్షన్ అడిగితే నా అనుచరులను బెదిరిస్తున్నారు. వారు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. న్యాయం కోసం అందరినీ కలుస్తానన్నాడు. నేను డబ్బు కోసమే, ఆస్తి కోసం పోరాటం చేయడం లేదు. నా ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నానన్నాడు. మనోజ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని తెలియజేస్తూ రాచకొండ సీపీకి మోహన్ బాబు లేఖ రాశారు. తనకు రక్షణ కల్పించాలని రాచకొండ సీపీని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మంచు మనోజ్ పహాడి షరీఫ్‌లో తనపై 10 మంది వ్యక్తులు దాడి చేశారని, విజయ్, కిరణ్ సీసీటీవీ ఫుటేజ్ తీసుకెళ్లారని.. తనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో రక్షణ కల్పించాలని పోలీసులను కోరాడు. ఈ వ్యవహారంలో ఇప్పటికే మంచు విష్ణు, మంచు లక్ష్మి కూడా ఎంట్రీ ఇవ్వగా.. మరి ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది తెలియాల్సి ఉంది.

### మోహన్‌బాబు ఫిర్యాదులో ఇలా..?


రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచుటౌన్ షిప్‌లో తాను పదేండ్లుగా నివాసముంటున్నాని మోహన్‌బాబు తన ఫిర్యాదులో తెలిపారు. తన చిన్న కొడుకు మనోజ్, కోడలు మౌనిక అనుచరులతో వచ్చి ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెల్లడించారు. తన 7 నెలల కూతురిని వదిలేసి మనోజ్ అతని భార్య బయటకు వెళ్లిపోతారని, ఆ పాపను ఇంట్లో పనిచేసే మహిళనే సంరక్షకురాలిగా ఉంటుందని వెల్లడించారు. ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో మనోజ్, 30 మంది అనుచరులు దౌర్జన్యంగా ఇంట్లోకి చొరబడ్డారని, ఇంట్లో ఉన్నవారిని బెదిరించి ఇల్లు ఖాళీ చేయాలంటూ భయపెట్టారని పేర్కొన్నారు. తన ఆస్తులను కాజేసేందుకు మనోజ్ కుట్ర చేస్తున్నారని, తనకు ప్రాణహాని ఉందని, తనకు, తన ఆస్తులకు రక్షణ కల్పించాలని కోరారు.

### మనోజ్ ఫిర్యాదులో ఇలా...

ఈ నెల 8వ తేదీన ఉదయం సమయంలో గుర్తుతెలియని పది మంది వ్యక్తులు తన ఇంట్లోకి ప్రవేశించి అరుపులు, కేకలు వేశారని, అడ్డుకోబోయిన తనపై దాడి చేసి పరారయ్యారంటూ మనోజ్ సోమవారం పహాడీషరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దవాఖానలో చికిత్స చేయించుకున్నానని, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నాడు.

## రామాయణంలో మరో అగ్రనటుడు

బాలీవుడ్ నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ నిర్మిస్తున్న చిత్రం 'రామాయణ'. రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి , యశ్ ఈ చిత్రంలో నటిస్తున్నట్లు ఇప్పటికే అధికార ప్రకటన వచ్చింది. ఇటీవల రాముడి పాత్ర పోషిస్తున్న రణ్‌బీర్ కపూర్ పాత్రకు సంబంధించి కీలక సన్నివేశాల చిత్రీకరణ పూర్తయింది. అయితే మిగతా నటులు ఎవరనేది ఇప్పటిదాకా ఎలాంటి అప్‌డేట్ లేదు. తాజాగా నిర్మాణ సంస్థ లేటెస్ట్ అప్‌డేట్ ఇచ్చింది. బాలీవుడ్ సీనియర్ నటుడు సన్నీదేవోల్ కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఈ విషయాన్ని తెలుపుతూ ఈ సినిమా కచ్చితంగా అందరికీ నచ్చుతుందని చెప్పారు. "అవతార్', 'ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్' తరహాలో రామాయణ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. చాలా పెద్ద ప్రాజెక్ట్‌గా ఇది తెరకెక్కుతుంది. అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకులను మరో ప్రపంచంలోకి తీసుకెళ్తారు. వీఎఫ్‌ఎక్స్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. కచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుంది. అందరూ దీన్ని ఇష్టపడతారు' అని చెప్పారు. అయితే తాను ఏ పాత్రలో కనిపిస్తారనే విషయం మాత్రం ఇప్పుడే చెప్పనని సన్నీదేవోల్ అన్నారు. ఆయన హనుమంతుడి పాత్రలో కనిపించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో రణ్‌బీర్ కపూర్ మాట్లాడారు. ఎంతోమంది ప్రతిభగల కళాకారులు ఈ సినిమాకు పని చేస్తున్నారు. ఫస్ట్ పార్ట్‌కు సంబంది?ంచి నా పాత్ర షూటింగ్ పూర్తయింది. త్వరలోనే రెండో భాగాన్ని మొదలుపెట్టనున్నాం" అన్నారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ కనిపించనున్నారు. హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, క్కేకేయిగా లారా దత్తా, శూర్ప ణఖగా రకుల్ ప్రీత్‌సింగ్ నటించనున్నట్లు తెలుస్తోంది. దీని వీఎఫ్‌ఎక్స్ కోసం నితేశ్ తివారీ టీమ్ ఆస్కార్ విన్నింగ్ కంపెనీ డీఎన్‌ఈజీతో సంప్రదింపులు జరిపినట్లు సమాచారం.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com